వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
గురువారం 06, జులై, 2023 16 పేజీలు

# ఇక యుద్ధమే..

ఈ నెల 7,8 తేదీలలో 48 గంటల నిరాహార దీక్ష

తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్న బీజేపీ ఎంపీలు



ములుగుటౌన్, ప్రభాతవార్త : ఈ నెల 7,8 తేదీలలో ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద ములుగు జిల్లాలో గిరిజన విశ్వ విద్యాలయం ఏర్పాటు విషయంలో కేంద్రం అవలంభిస్తున్న విధానాలను నిరసిస్తూ మోడీ పర్యటనను దృష్టిలో పెట్టుకుని గిరిజన విద్యార్థులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో 48 గంటల పాటు నిరాహార దీక్ష చేయనున్నట్లు మాజీ మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు అజ్మీరా సీతారాంనాయక్ తెలిపారు.

2 లో..

# నేటి నుండి గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె



- అధికారులకు సమ్మె నోటీస్ అందజేసిన కార్మికులు
- వేతనాల పెంపు, సర్వీస్ క్రమబద్ధీకరణకు డిమాండ్
- సమస్యలు పరిష్కరించేంత వరకు ఆందోళన

వరంగల్ జూలై 5 ప్రభాతవార్త

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు, ఉద్యోగులు సమ్మెకు సిద్ధమయ్యారు. ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారులకు, మండల పరిషత్ అధికారులకు సమ్మె నోటీసులు అందజేశారు. గత నాలుగు రోజులుగా ఆయా మండలాల్లో గ్రామపంచాయతీ కార్మికులు, ఉద్యోగులు సమ్మె నోటీస్‌లను అందజేస్తున్నారు. నేటి నుండి నిరవధిక సమ్మెను కొనసాగించనున్నారు. జీవో 60 ప్రకారం వేతనాలను పెంచాలని మల్టీపర్పస్ వర్కర్ల విధానం రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నేటి నుండి సమ్మె బాట పట్టనున్నారు. ఐడి యాక్టు 1947, సెక్షన్ 22 అనుసరించి సమ్మె నోటీస్ అందజేశారు. రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయతీలలో 50 వేల మంది గ్రామపంచాయతీ సిబ్బంది పనిచేస్తున్నారు. పారిశుధ్య కార్మికులు, స్వీపర్లు, పంపు ఆపరేటర్లు. ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లు గ్రామపంచాయతీల్లో విధులను నిర్వహిస్తున్నారు. పనికి గుర్తింపు లేకపోవడం, భద్రత కల్పించకపోవడం, కనీస వేతనాలు చెల్లించకపోవడం, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించడం లేదు.

# అంతరాష్ట్ర దొంగల ముఠా... అరెస్టు



2 లో..

- స్వాదీనం చేసుకున్న ఆభరణాలు
- మాట్లాడుతున్న సిసిఎస్ డీఎస్పి గండ్రాతి మోహన్

మహబూబాబాద్, జూలై5, ప్రభాతవార్త

జిల్లాకేంద్రంలో అంతరాష్ట్ర దొంగలను అరెస్ట్ చేసినట్లు సిసిఎస్ డీఎస్పి గండ్రాతి మోహన్ తెలిపారు. బుధవారం సమావేశాన్ని ఏర్పాటుచేసి ఆయన మాట్లాడుతూ.. ఎస్పి శరత్‌చంద్రపవార్ ఆదేశాల మేరకు సిసిఎస్, పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో గతంలో జరిగిన కేసులలో అనుమానితుల గురించి వెతుకుతుండగా పట్టణంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఖమ్మం జిల్లా నెహ్రూనగర్‌కు చెందిన కొట్ల ముత్యాలరావు తండ్రి రామస్వామి, వయసు 30 సంవత్సరాలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన వట్టికూటి మహేష్ తండ్రి రాములు, వయస్సు 39 వారిని వెంబడించి పట్టుకోవడం జరిగిందన్నారు.

వినాయక సాక్షిగా డివైడర్‌ను తొలగించిన వైనం

వివరాలు 2 లో..


# యూటర్న్

- మద్యం విక్రయదారులకు వరంగా మారిన యూటర్న్
- రోడ్డు మధ్యలో ఉన్న కంచెను తొలగించిన వైన్స్ షాప్ యజమానులేనా ..?
- యూటర్న్ వల్ల నేషనల్ హైవే 163పై ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు ..?



ములుగు టౌన్ ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలో ఉన్న వైన్స్ షాపుల యజమానులు అండదండలతో గ్రామాల్లో గల్లీ గల్లీలో బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ఎంఆర్పిపై రూ.10 అదనంగా ఇస్తే ఏ అధికారి మీ జోలికి రారు అని భరోసాతో ఆటోల్లో మధ్యాన్ని బెల్టుషాపులకి తరలిస్తున్నారు.

# ఓరుగల్లుపై పార్టీల.. నజర్



- 8న హన్మకొండకు పీఎం రాక
- మోడీ పర్యటన బిజెపికి కలిసివచ్చేనా..?
- బండి మార్పుతో కమలం పార్టీలో కంగారు రెండుగా చీలిన బిజెపి శ్రేణులు
- ఖమ్మం సభ సక్సెస్‌తో నయాజోష్‌లో కాంగ్రెస్
- అభివృద్ధి సంక్షేమ పథకాల పైనే బిఆర్ఎస్ ఆశలు

ప్రభాతవార్త- హన్మకొండ: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ చారిత్రాత్మకమైన రాజకీయ నేపథ్యం కలిగిన ఓరుగల్లుపై ప్రధాన పార్టీల అగ్రనేతలు దృష్టి సారించారు. ఓరుగల్లు ఓటర్లను ఆకర్షించడానికి పార్టీలు ఫోకస్ పెట్టాయి. ఈ నెల 8ప ప్రధానమంత్రి నరేంద్రమోడి కాజిపేట హన్మకొండలో జరుగు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడమే కాకుండా ఓరుగల్లు కమలంలో జోష్ నింపడానికి హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల బహిరంగ సభకు కమల శ్రేణులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా బిజెపి స్టేట్ చీఫ్ బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తప్పించడంతో ఓరుగల్లు కమలనాథుల్లో అలజడి రెండు వర్గాలుగా బండి వర్సెస్ ఈటలగా పార్టీలో అంతర్గత సంఘర్షణ చోటు చేసుకుంది. బండి సంజయ్‌ని మార్చడంతో బండి అభిమానులు నిరాషకు గురయ్యారు.

# ఇక యుద్ధమే ..

ములుగుటౌన్, ప్రభాతవార్త :

**మొదటి పేజీ తరువాయి :** ఈ నెల 7,8 తేదీలలో ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద ములుగు జిల్లాలో గిరిజన విశ్వ విద్యాలయం ఏర్పాటు విషయంలో కేంద్రం అవలంభిస్తున్న విధానాలను నిరసిస్తూ మోడీ పర్యటనను దృష్టిలో పెట్టుకుని గిరిజన విద్యార్థులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో 48 గంటల పాటు నిరాహార దీక్ష చేయనున్నట్లు మాజీ మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు అజ్మీరా సీతారాంనాయక్ తెలిపారు. బుధవారం ఆయన ములుగు జిల్లాలో కేంద్రంలోని గాంధీ పార్కులోని అతిధిగృహంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ .. కేంద్రంపై గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేసే వరకు ఇక నుండి యుద్ధమేనని గిరిజనుల కోసం చట్ట సభలలో ఆమోదం పొందిన కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం కర్మాగారం, గిరిజన యూనివర్సీటీ వంటి ఏర్పాటుకు నోచుకోకపోవడం దౌర్భగ్యమన్నారు. తెలంగాణలోని బిజేపీ



ఎంపీలు అబద్దాలు ఆడుతూ కేంద్రం నిధులు తేవడంలో విఫలమవ్వడం బాధాకరమని అన్నారు. వీరి అబద్దాల మూలంగా తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బ తింటున్నాయని ఇలా గతంలో ములుగు గిరిజన విశ్వవిద్యాలయానికి స్థల సేకరణ జరగలేదని తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఒక కేంద్ర మంత్రి అబద్దాలు ఆడటం శోచనీయమని అన్నారు. ములుగు జిల్లాలో గిరిజన యూనివర్సీటీ కోసం డీపీఆర్‌లు కావాలంటే సెంట్రల్ యూనివర్సీటీ వీసీ, ఐదుగురితో కూడిన కమిటీని 2019లో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో ములుగు, మహబూబాబాద్‌లో గిరిజన యూనివర్సీటీకి 336 ఎకరాల భూమిని కేటాయించి కొన్ని సంవతసత్రాలుగా గడుస్తున్న యూనివర్సీటీని ఏర్పాటు చేయడంలో కేంద్రం విఫలమైందన్నారు. మోడీ పర్యటనలో గిరిజన యూనివర్సీటీ, మేడారం జాతీయ హోదా ప్రకటించకపోతే ఆయన పర్యటనకు సార్ధకత లేదన్నారు. ములుగు జిల్లాలో ఆసియాలోనే కుంభమేళా పేరుపొందిన మేడారం జాతరగా ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమన్నారు. 8వ తేదీ లోపు మోడీ గిరిజన విశ్వ విద్యాలయాన్ని ములుగు జిల్లాలో ఏర్పాటు చేస్తున్నామని ప్రకటన విడుదల చేస్తే తమ నిరాహార దీక్షను ఆపి వేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లాలోని ప్రజాప్రతినిధులు, ప్రజలు, ప్రజాసంఘ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు, వెంకటాపూర్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, లింగాల రమణారెడ్డి, అశోక్, భూక్య మురళి, విద్యార్థి విభాగం నాయకులు మోతె రాజు, విష్ణువర్ధన్, భూక్యా అమర్‌సింగ్, ఎంపీటీసీల జిల్లా ఫోరం అధ్యక్షుడు పోరిక విజయరాంనాయక్, బైకాని సాగర్, కోగిల మహేష్, రాహూల్, తదితరులు పాల్గొన్నారు.

# యూటర్న్

ములుగు టౌన్ ప్రభాతవార్త:

**మొదటి పేజీ తరువాయి :** జిల్లా కేంద్రంలో ఉన్న వైన్స్ షాపుల యజమానులు అండదండలతో గ్రామాల్లో గల్లీ గల్లీలో బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ఎంఆర్పిపై రూ.10 అదనంగా ఇస్తే ఏ అధికారి మీ జోలికి రారు అని భరోసాతో ఆటోల్లో మధ్యాన్ని బెల్టుషాపులకి తరలిస్తున్నారు. కొందరు బెల్ట్ షాపు యజమానులు వైన్స్ షాప్‌కు వచ్చి మరీ తీసుకొని పోతున్నారు. జిల్లా కేంద్రంలో విచ్చలవిడిగా జరుగుతున్న బెల్ట్ షాపుల దందాకు కళ్లెం వేసే నాధుడే కరువయ్యాడు. విషయం పూర్వాపరాలలోకి వస్తే ములుగు-ఏటూరునాగారం జాతీయ రహదారి 163పై ములుగు జిల్లా కేంద్రంగా ఉన్నటువంటి వైన్స్ ఎదురుగా ఎటువంటి అనుమతులు లేకుండా రోడ్డు మధ్యలో వేసిన కంచెను తొలగించడం జరిగింది. నిత్యం వందలాది వాహనాలతో, ఇసుక రవాణా చేస్తున్న భారీ వాహనాలతో ప్రయాణికులు ఇబ్బందికరంగా, భయకరంగా యూటర్న్ చేస్తున్న వాహనదారుల వికృత చేష్టలతో ఎవరికైనా ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు అని ప్రజలు వాపోతున్నారు. ములుగు జిల్లా కేంద్రంగా ఉన్న వైన్స్ షాప్‌లలో దొరకనిది బెల్ట్ షాప్‌లలో దొరుకుతుందని, ఇలా జిల్లా కేంద్రంలో మూడు ఫుల్ బాటిల్లు ఆరు గ్లాసులు లాగా బెల్టుషాపులు జోరు సాగుతుంది. మామూళ్ల మత్తులో అధికారులు ఉండగా స్థానికులు ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం హైవేల పక్కన వైన్ షాపులు ఉంచగా నిబంధనలకు విరుద్ధంగా కంచెలు తీసేసి మరీ మద్యం వ్యాపారం సాగిస్తున్నారు. వైన్స్ షాపుల యజమానులు అండదండలతో గ్రామాల్లో గల్లీ గల్లీలో బెల్లు



షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. విడ్డూరం ఏంటి అంటే 18 సంవత్సరాలు నిండని వారు కూడా మద్యానికి బానిస అవుతున్నారంటూ బెల్టు షాపులు బారి నుండి వాళ్ల పిల్లల్ని రక్షించుకోవడం కోసం బెల్టు షాపులు ధ్వంసం చేసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా కానీ నిమ్మకు నీరెత్తినట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారు. తాగుబోతులు తంటాలు పడవద్దని నిబంధనలకు విరుద్ధంగా కంచెను తొలగించి యూ టర్న్ తీసుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ, కంచెను యధావిధిగా ఉంచి ప్రజల ప్రానాలకు రక్షణ కల్పించాల్సిందిగా ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# నేటి నుండి గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

నడిగూడెం, జూలై 5 ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి :** ఐడి యాక్టు 1947, సెక్షన్ 22 అనుసరించి సమ్మె నోటీస్ అందజేశారు. రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయ తీలలో 50 వేల మంది గ్రామ పంచాయతీ సిబ్బంది పనిచేస్తున్నారు. పారిశుధ్య కార్మికులు, స్వీపరు,, పంపు ఆపరేటర్లు. ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లు గ్రామపంచాయతీల్లో విధులను నిర్వహిస్తున్నారు. పనికి గుర్తింపు లేకపోవడం, భద్రత కల్పించకపోవడం, కనీస వేతనాలు చెల్లించకపోవడం, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించడం లేదు. దీంతో సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం నిలుపుకోలేదు. దీంతో తిరిగి సమ్మె చేపట్టేందుకు సిద్ధమయ్యారు. పిఆర్‌సిలో నిర్ణయించిన బేసిక్ ప్రకారం పంచాయతీ సిబ్బందికి రూ. 19 వేలు వేతనం చెల్లించాలని జీవోలో పేర్కొన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లు, ఇతర ఫీల్డ్ సిబ్బందికి రూ. 19,500 వేతనం చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లలను సిస్టెంట్ పంచాయితీ కార్యదర్శులుగా పదోన్నతులు కల్పించాలని కోరినప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయలేదు. గ్రామపంచాయితీ ఉద్యోగ, కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ(జెఎసి) సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ స్పందన కొరవడడంతో కార్మికులు, ఉద్యోగులు సమ్మెకు సిద ్ధమయ్యారు. 2011 జనాభా ప్రాతిపదికన 500 మందికి ఒక కార్మికుడిని నియమించి పనులు చేయిస్తున్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికులను నియమించకపోవడంతో ఉన్న కార్మికులపై పనిభారం పడుతుంది. జీవో నెంబర్ 51 విడుదలకు ముందు పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బంది అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి. సమాన వేతనాలు ఇవ్వాలి. వేతనాలకు బడ్జెట్ ప్రభుత్వమే కేటాయించాలి. జీవో నెంబర్ 51 ప్రకారం మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. రద్దు చేయాలని కోరినప్పటికీ ఫలిత ం లేకుండా పోతుంది. గ్రామపంచాయతీల్లో ట్రాక్టర్లను నడిపేందుకు ప్రత్యేక డ్రైవర్లు లేరు. ఉన్న కార్మికులతోనే డ్రైవింగ్ చేయిస్తున్నారు. ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం లేదు. ఏళ్ల తరబడి చాలీచాలని వేతనాలతో కార్మికులు, ఉద్యోగులు నానా అవస్థలు పడుతున్నారు. వేతనాలు పెంచకపోగా సర్వీస్ క్రమబద్ధీకరణ జరగడం లేదు. దీంతో నేటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమె ్మ చేపట్టనున్నట్లు నోటీసులు అందజేసి సమ్మెకు సిద్దమవుతున్నారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి రూ. 10 లక్షలు నష్టపరిహారం అందజేయాలని కోరుతున్నారు. ఆదాయం ఉన్న గ్రామపంచాయితీల్లో వేతనాలను పెంచాలంటున్నారు. 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలంటున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మిక చట్టాలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ట్రాక్టర్ డ్రైవర్లకు పంచాయితీల ద్వారానే డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇప్పించాలని, పదవీ విరమణ బెనిఫిట్‌గా రూ. 5 లక్షలు ఇవ్వాలంటున్నారు. కార్మికులపై వేధింపులు, అక్రమ తొలగింపులు నిలిపి వేయాలని తదితర డిమాండ్లతో గ్రామపంచాయితీ కార్మికులు, ఉద్యోగులు నిరవధిక సమ్మె చేయనున్నారు. నేటి నుండి గ్రామాల్లో పనులు స్తంభించనున్నాయి. సమ్మె నోటీస్ ఇచ్చి వారం రోజులు గడిచినా ఈ విషయంలో ఇప్పటి వరకు ప్రభుత్వం స్పందించకపోవడంతో నేటి నుండి గ్రామాల్లో పారిశుద్య పనులతో పాటు ఇతర పనులు స్తంభించనున్నాయి. ఈ సారి మా త్రం సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు సమ్మె కొనసాగిస్తామని కార్మికులు అంటున్నారు. ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోనుందో వేచి చూడాలి.

# అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

మహబూబాబాద్, జూలై5, ప్రభాతవార్త



**మొదటి పేజీ తరువాయి :** జిల్లాకేంద్రంలో అంతరాష్ట్ర దొంగలను అరెస్ట్ చేసినట్లు సిసిఎస్ డిఎస్పి గంద్రాతి మోహన్ తెలిపారు. బుధవారం సమావేశాన్ని ఏర్పాటుచేసి ఆయన మాట్లాడుతూ.. ఎస్పి శరత్‌చంద్రపవార్ ఆదేశాల మేరకు సిసిఎస్, పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో గతంలో జరిగిన కేసులలో అనుమానితుల గురించి వెతుకుతుండగా పట్టణంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఖమ్మం జిల్లా నెహ్రూనగర్‌కు చెందిన కొట్ల ముత్యాలరావు తండ్రి రామస్వామి, వయసు 30సంవత్సరాలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన వట్టికూటి మహేష్ తండ్రి రాములు, వయస్సు 39 వారిని వెంబడించి పట్టుకోవడం జరిగిందన్నారు. వారి వద్ద నుండి 7తులాల బంగారం, ఒక ద్విచక్ర వాహనం స్వాదీనం చేసుకున్నామని వాటి విలువ సుమారు 5.30లక్షలు ఉంటుందని తెలిపారు. మొదటి వ్యక్తి అయిన ముత్యాలరావు చెడుఅలవాట్లకు బానిసై గత 8సంవత్సరాల నుండి భద్రాచలం, పాల్వంచ, కొత్తగూడెం, మహబూబాబాద్ పరిధిలో 20వరకు దొంగతనాలు చేసి పోలీసులకు పట్టుబడి పలుమార్లు జైలుకు వెళ్లి బెయిల్‌పై బయటకు వచ్చి తిరిగి దొంగతనాలు చేస్తుంటాడు. గత జనవరిలో జైలు నుండి బయటకు వచ్చి మూడు దొంగతనాలు చేసినట్లు తెలిపారు. దొంగలించిన సొమ్మును వెంకటేష్‌తో కలసి దొంగిలించిన మోటారు వాహనంపై మానుకోటలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా వారిని పట్టుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో నేరస్థులను పట్టుకున్న మహబూబాబాద్ సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ ఈ.బీమేష్, టౌన్ ఎస్సై సతీష్, సబ్ ఇన్‌స్పెక్టర్ బి.సతీష్, సిబ్బంది శంకర్, ఉపేందర్‌రావు, ఉమామహేశ్వర్, రహమత్‌అలీ, పాపయ్య, బాలు, విజయ్‌కుమార్, సుధాకర్, రాజేష్‌లను ఎస్పి అభినందించారు.

# ఓరుగల్లుపై పార్టీల నజారు..!

ప్రభాతవార్త- హన్మకొండ:

**మొదటి పేజీ తరువాయి :** ఓరుగల్లు ఓటర్లను ఆకర్షించడానికి పార్టీలు ఫోకస్ పెట్టాయి. ఈ నెల 8వ ప్రధానమంత్రి నరేంద్రమోడి కాజిపేట హన్మకొండలో జరుగు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడమే కాకుండా ఓరుగల్లు కమలంలో జోష్ నింపడానికి హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల బహిరంగ సభకు కమల శ్రేణులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా బిజెపి స్టేట్ చీఫ్ బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తప్పించడంతో ఓరుగల్లు కమలనాథుల్లో అలజడి రెండు వర్గాలుగా బండి వర్సెస్ ఈటలగా పార్టీలో అంతర్గత సంఘర్షణ చోటు చేసుకుంది. బండి సంజయ్‌ని మార్చడంతో బండి అభిమానులు నిరాషకు గురయ్యారు. అసలే ఓరుగల్లు కమలం పార్టీలో నిర్మాణాత్మకమైన క్యాడర్ లేకపోవడం ఒక లోటు అయితే ఎన్నికల వేళ పార్టీని భలోపేతం చేసిన బండి సంజయ్‌ను మార్చడం ఏమిటని బండి వర్గీయులు గుర్రుమీద ఉన్నారు. సీఎం పర్యటనపైన్నే ఓరుగల్లు కమలనాథులు ఆశలు పెట్టుకున్నారు. కాగా ఇటీవల ఖమ్మంలో జరిగిన కాంగ్రెస్ జనగర్జన సభ సక్సెస్ కావడంతో ఓరుగల్లు కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ కనిపిస్తుంది. హస్తం పార్టీకి ఓటు బ్యాంకు ఉండటంతో కాంగ్రెస్‌కు కలిసి వస్తుందని ఓరుగల్లు కాంగ్రెస్ క్యాడర్ కదనోత్సవంతో కొట్టివచ్చినట్లు కనిపిస్తుంది. కాగా ఓరుగల్లు కాంగ్రెస్‌లో నేతల మధ్య సమన్వయం లేక పోవడం అంతర్గత కమ్ములాటలతో నియో జకవర్గ స్థాయి నేతలు ఉన్నప్పటికి కార్యకర్తల్లో మాత్రం జోష్ కనిపిస్తుంది. కాగా అభివృద్ధి సంక్షేమ పథకాలతో ముచ్చటగా మూడోసారి తెలంగాణలో తమ పార్టీ అధికారంలోకి వస్తుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, బిఆర్ఎస్ శ్రేణులు ఆశాభావం వ్యక్త పరుస్తున్నారు. ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఉన్నప్పటికి ప్రతిపక్షాలు బలహీణ పర్చడంలో టిఆర్ఎస్ అధినేత సీఎం కేసిఆర్ సిద్ధ హస్తుడనే పేరు ఉండటంతో తమకు డోకా లేదని సిట్టింగ్ ఎమ్మెల్యేలు భావిస్తున్నారు. కాగా చాపకింద నీరులా కాంగ్రెస్ విస్తరించి తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పట్టం కట్టాలని రాహుల్, పిసిసి అద్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎన్నికల మ్యానిఫేస్టో డిక్లరేషన్‌ను ప్రకటిస్తూ తెలంగాణ ప్రజల మనసులు తెరవడానికి కృషి చేస్తున్నారు. కాగా బీఆర్ఎస్ పార్టీకి ఓరుగల్లు గత రెండు పర్యాయాలుగా కంచుకోటగా ఉన్న విషయం విధితమే కాగా కమలం పార్టీలో ఇటీవల జరిగిన రాజకీయ మార్పులతో బీఆర్ఎస్, బిజెపి ఒక్కటే అన్న సంకేతాలు ప్రజల్లోకి వెళ్లాయని దీనిని కాంగ్రెస్ శ్రేణులు ప్రజలను తమ వైపుకు ఆకర్షించే విధంగా ప్రజల్లోకి చొచ్చుకు వెళితే ఈ సారి ఓరుగల్లులో సైతం కాంగ్రెస్‌కు సగానికి పైగా ఎమ్మెల్యే స్థానాలు గెలుస్తామన్న ధీమాతో కాంగ్రెస్ క్యాడర్ ఉంది. మరేం జరుగుతుందో వేచి చూడాలి.

# తిమ్మంపేటలో ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు



**దుగ్గొండి, జులై 5, ప్రభాతవార్త**
మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి భోనాలు ఘనంగా బుదవారం చేశారు. పిల్లాపాపలు చల్లంగా ఉండాలని వర్షాలు బాగా కురిసి చెరువులు సమృద్ధిగా నిండి పంటలు బాగా పండాలని గత సంవత్సరం చేసిన అప్పులు తీరాలని మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్లతో నృత్యాలు చేసుకుంటూ పెద్దమ్మతల్లి వద్దకు వెళ్లి మహిళలు మొక్కులు అప్పచెప్పుకుంటూ దేవున్ని వేడుకుంటారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు దండు నర్సయ్య, కుల పెద్దమనిషి దండు రవి, కార్యదర్శి దండు రాజు, ఉపాధ్యక్షుడు బాషబోయినరాజేందర్, డైరెక్టర్ పెండ్యాల సాంబయ్య, కొలువుల వెంకటేశ్వర్లు, దండు రాజు, మేక అనిల్, కర్ణాకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జల్లిలో విద్యార్థులకు క్రీడాపోటీలు



**చెన్నారావుపేట, జులై 5, ప్రభాతవార్త**
మండలంలోని జల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుదవారం విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. క్రీడాపాఠశాలల్లో నాలుగు ఐదవ తరగతుల్లో ప్రవేశానికి గాను పాఠశాల హెచ్ఎం సరళ ఆధ్వర్యంలో బ్యాటరీ టెస్ట్ క్రీడాపోటీలు నిర్వహించారు. మండలంలోని వివిధ పాటశాలల నుండి సుమారు 70మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం వారందరికి వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సుధాకర్, రవీందర్, కమలకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## పలువురు కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి చేరిక



**చెన్నారావుపేట, జులై 5, ప్రభాతవార్త**
మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు మాజీ ఎంపిపి జక్క అశోక్ మాజీ జడ్పిటిసిలు బుర్రి తిరుపతి, జున్నుతుల రాంరెడ్డి, మంద జనార్ధన్, ఉపసర్పంచ్ కందికొండ విజయ్‌కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎదురబోయిన సాంబయ్యల ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరగా వారందరికి జడ్పీఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జడ్పి ఫ్లోర్‌లీడర్ మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు అభివృద్ధికి కార్యకర్తలే పునాధి అన్నారు. సమర్ధవంతంగా పనిచేసే వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. కార్యకర్తలు, నాయకులంతా ఎలాంటి విభేదాలు లేకుండా సమన్వయంతో పనిచేయాలన్నారు. చేరిన వారిలో వేముల ఎల్లగౌడ్, బాషబోయిన వెంకన్న, కాగితోజు కుమారస్వామి, మంచోజు వెంకన్న, కాగితోజు రాజేష్, కృష్ణమూర్తి, గందం రఘుపతి, బిక్షపతి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మనోజ్, రామలింగం, రాజారాం, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్లస్టర్ ప్రకారం గ్రామసభను నిర్వహించండి

### తుడుందెబ్బ జాతీయ కోకన్వీనర్ యాసం రాజు



**వెంకటాపురం(నూగూరు), జూలై 05, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పూజారిగూడెంలో నిర్వహించే ఇసుక్వారీకి సంబందించిన పెసా గ్రామసభను అంకన్నగూడెం క్లస్టర్ ప్రకారం నిర్వహించాలని తుడుదెబ్బ జాతీయ కోకన్వీనర్ యాసరాజు డిమాండ్ చేశారు. ఇదే విషయంపై తాహశీల్దార్ అంటి నాగరాజుకి వినతిపత్రం అందజేశారు. మండలంలో పెసా గ్రామసభలను ఇష్టానుసారంగా నిర్వహిస్తున్నారు అని స్దానిక తాహశీల్దార్ లేకుండా నిర్వహణ జరుగుతుంది అని దీనిపై జిల్లా కలెక్టర్ కల్పించుకోని సక్రమంగా జరిగేవిధంగా చూడాలని వీరు చలిమెల నుండి 1987లో అప్పటి కలెక్టర్ చోరవతో ఇక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకోని జీవనం సాగిస్తున్నారు అని కాని కోందరు స్వార్ధం కోసం తప్పుదోవా పట్టిస్తున్నారు అని గ్రామభ క్లస్టర్ ప్రకారం జరుగుతేనే గిరిజనులకు న్యాయం జరుగుతుంది అన్నారు ఈకార్యక్రమంలో పూనెం మునేశ్వరావు, గ్రామస్తులు పాల్గోన్నారు.

## న్యాయస్ధానం తీర్పు పట్ల హర్షం

**వెంకటాపురం(నూగూరు), జూలై 05, ప్రభాతవార్త:**
అదివాసీల హక్కుల ను గుర్తించి మంగపేట మండలంలో 23 గ్రామాలు షెడ్యూల్డ్ ప్రాంతంలోకి వస్తాయి అని భుధవారం నాడు హైకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం అని ఈతీర్పు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు అదివాసీ నవ నిర్మణ సేన రాష్ట్ర అద్యక్షులు, సర్పంచ్ కోర్స నర్సింహామూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. పాలకుల తప్పిదాల వలన ఇటువంటివి జరుగుతున్నాయి అని ఇంతకాలం ఉద్గోఆలు లేక యవత నష్టపోయింది అని అలాగే ఈతీర్పు ఆదారంగా నాన్‌షెడ్యూల్డ్ గా అక్కడ ఉన్నా ప్రాంతాన్ని కూడా షెడ్యూల్డ్ ప్రాంతంగా చేయలని, అన్యాక్రాంతం అయిన భూమిని కూడా వెనకకు తీసుకోవాలని అయన డిమాండ్ చేశారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండలి

**నెక్కొండ, జులై 5, ప్రభాతవార్త**
గ్రామీణ ప్రాంత ప్రజలు సైబర్ మోసాలను నమ్మి మోసపోవద్దని ఎస్ఐ జానిపాషా అన్నారు. మండలంలోని నెక్కొండ తండా గ్రామంలో బుదవారం పోలీస్ కళాబృందం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామస్తులకు సైబర్‌క్రైం, నేరాలు, బాల్యవివాహాలు, మూడాచారాలు, అక్రమ గుడుంబా, సారా తయారి, ఇతరాత్ర మోసాలకు పాల్పడవద్దని వటివల్ల ఎదురయ్యే పరినామాలను వివరించారు. యువత చెడు అలవాట్లకు గుట్కా, గంజాయి, మొబైల్ గేమ్స్‌ల మోజులో పడి తమ జీవితాన్ని నాశనం చేసుకోవదన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ప్రశాంత్, కళాబృందం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## విద్యుదాఘాతంతో ఏడు గొర్రెలు మృతి



**రఘునాథపల్లి, జూలై 5 ప్రభాతవార్త :**
విద్యుదాఘాతంతో ఏడు గొర్రెలు మృతిచెందిన సంఘటన మండలంలోని కన్నాయిపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. కన్నాయిపల్లి గ్రామానికి చెందిన నల్లూరి కొంరయ్య గ్రామశివారులో గొర్రెలు మేపుతున్న క్రమంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఏడు గొర్రెలు విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందాయి. విద్యుదాఘాతంతో ఏడు గొర్రెలు మృతిచెందడంతో సుమారు రూ.60వేలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు కొమురయ్య రోధిస్తు తెలిపారు.

## కురిసిన వర్షానికి కూలిన గుడి గోడ..

### - ధ్వంసమైన ఆటో, తోపుడు బండి



**స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 5 ప్రభాతవార్త :**
మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి డివిజన్‌కేంద్రంలోని శ్రీ తిరుమల నాథస్వామి ఆలయానికి చెందిన గోడకూలి ఒక ఆటో, తోపుడు బండి ధ్వంసమై రెండు విద్యుత్ స్తంభాలు విరిగిపోయిన సంఘటన బుధవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. ఈసందర్భంగా బాధితుడు నీల దశరథం మాట్లాడుతూ 12ఫీట్ల ఎత్తుతో వందఫీట్లకు పైగా పొడవుగల గోడను నామమాత్రపు పునాదితో మధ్యలో పిల్లర్లు లేకుండా నాసిరకంగా నిర్మించడం జరిగిందన్నారు. ఈసంఘటనలో తన ఆటో పూర్తిగా ధ్వంసమైందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని వేడుకున్నాడు. అలాగే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ ఆస్తినష్టం కలిగేలా చేసిన బాధ్యులపై తగినచర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు.

## ప్రపంచ స్థాయి కాన్ఫరెన్స్‌కు జయముఖి విద్యార్థులు



**చెన్నారావుపేట, జులై 5, ప్రభాతవార్త**
స్థానిక ముగ్ధుంపురంలోని జముఖి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రపంచ స్థాయి కాన్ఫరెన్స్‌కు ఎంపికైనట్లు కళాశాల యాజమాన్యం పేర్కొంది. ఈ మేరకు బీటెక్ ఈఈఈ మూడో సంవత్సరం విద్యార్థి పీ.రాహుల్, సీఎస్సీ రెండో సంవత్సరం విద్యార్థి భవానిలు ప్రతిష్టాత్మకమైన ప్రపంచ వ్యాప్త ఐఈఈఈ రిటర్నింగ్ మదర్స్ కాన్ఫరెన్స్ పోటీల్లో పాల్గొనడం జరిగిందన్నారు. ఈ పోటీల్లో సత్తా చాటిన ఇరువురు విద్యార్థులు ప్రపంచ స్థాయి కాన్ఫరెన్స్‌కు ఎంపిక కావడం జరిగిందిన విద్యా సంస్థల ప్రెసిడెంట్ కేతిరి నర్సింహారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం శంకర్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు ఇలా ప్రపంచ స్థాయిలో రాణించడం ఎంతో గర్వకారణమన్నారు. విద్యార్థులు చదువులతో పాటు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టి సారించాలన్నారు. ప్రతిభావంతులైన వారికి ఎల్లప్పుడు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జానకి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, డీ. రజినికుమార్ తదితరులు పాల్గొన్నారు.




## డ్రైనేజీ, బోర్‌లను పరిశీలించిన ఇంచార్జ్ సర్పంచ్ నాయిని

కాటారం, జూలై 5, ప్రభాతవార్త



కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని గారెపల్లిలో గల బెల్లంకొండ కాలనీ డ్రైనేజీ, పబ్లిక్ బోర్‌లను బుధవారం కాటారం ఇంచార్జ్ సర్పంచ్ నాయిని శ్రీనివాస్ పరిశీలించారు. కాలనీవాసుల కోరిక మేరకు చెడిపోయిన బోర్ స్టార్టర్‌లను రిపేర్ చేయుటకు స్పందించినట్లు తెలిపారు. త్వరలోనే డ్రైనేజీ నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుందని కాలనీవాసులకు సర్పంచ్ నాయిని శ్రీనివాస్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేయాలి

**-కాటారం ఇంచార్జ్ సర్పంచ్ నాయిని శ్రీనివాస్**

కాటారం, జూలై 5, ప్రభాతవార్త



కాటారం మార్కెట్ కమిటీ అభివృద్ధికి సమన్వయంతో కృషి చేయాలని కాటారం ఇంచార్జ్ సర్పంచ్ నాయిని శ్రీనివాస్ అన్నారు. బుధవారం కాటారం మార్కెట్ కమిటీలో మార్కెట్ కమిటీ ఛైర్‌ఫర్సన్ పెండ్యాల మమత-మనోహర్ అధ్యక్షతన పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించగా ఇంచార్జ్ సర్పంచ్ నాయిని శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా మార్కెట్ కమిటీ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించి ఏకగ్రీవంగా తీర్మాణించినట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

## సాంప్రదాయ బద్ధంగా మహిళల గోరింటాకు వేడుకలు

కాటారం, జూలై 5, ప్రభాతవార్త

గోరింటా పూచింది అనే పాటను గుర్తుకు తెచ్చేలా కాటారం మండలకేంద్రంలో మహిళలు గుర్తు చేశారు. వివరాల్లోకి వెళితే..జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలో బీరెల్లి పావని, కముటాల రాధ ఆధ్వర్యంలో మహిళలంతా గోరింటాకు సంబురాలను బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రతి యేటా ఆషాఢ మాసంలో మహిళలు గోరింటాకు వేడుకలను సాంప్రదాయబద్ధంగా మహిళలంతా ఓచోట చేరి గోరింటాకు చేతులకు ఎంతో అందంగా పెట్టుకొని చూపరులను ఆకట్టుకున్నారు. ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం అనేది అనాధిగా వస్తున్న ఆచారం. కాలక్రమేణా ఇలాంటి వేడుకలు అంతరిస్తుండడంతో కాటారం మండలకేంద్రానికి చెందిన మహిళలు ఇలాంటి సాంప్రదాయాలను పొగొట్టుకోవద్దనే సదుద్దేశ్యంతో ప్రతి సంవత్సరం గోరింటాకు వేడుకలను మహిళలంతా ఓ చోట చేరి వైభవంగా నిర్వహిచుకుంటున్నారు. ఈకార్యక్రమంలో మహిళలు శ్రీలక్ష్మీ చౌదరి, ఉడుముల విజయ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## గడపగడపకు మోడీ సంక్షేమ పథకాలపై అవగాహన

కాటారం, జూలై 5, ప్రభాతవార్త



కాటారం మండలంలో గడపగడపకు బిజేపి ప్రభుత్వం ప్రధాని మోడీ పాలనలోని సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు బిజేపి కాటారం మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి అన్నారు. బుధవారం కాటారం మండలకేంద్రంలోని గారెపల్లి బూత్ 145, 146లలో ఇంటింటికి బిజేపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాని మోడీ తొమ్మిది సంవత్సరాల పాలనలోని సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమం ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి గంట అంకయ్య, స్వల్పకాలిక విస్తారక్ సెంథిల్(తమిళనాడు) నియోజకవర్గ విస్తారక్ రాజారాం, ఓబిసి మోర్చా అధ్యక్షుడు జిల్లాల శ్రీశైలం, బూత్ అధ్యక్షులు గంట మహేష్, మల్కా మధుసూదన్ రావు, బొంతల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన జిఎస్ఆర్

చిట్యాల, జూలై 5, ప్రభాతవార్త



మండలంలోని కొత్తపేట, జడల్‌పేట గ్రామానికి చెందిన మృతుల కుటుంబాలను టిపిసిసి సభ్యుడు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు బుధవారం పరామర్శించారు. కొత్తపేటకు చెందిన పాక ఐలయ్య, అల్లే వీరేశం, జడల్‌పేటకు చెందిన తనుకు వికాస్‌లు ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందారు. విసం తెలుసుకున్న గండ్ర సత్యనారాయణ రావు మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, సర్పంచ్ గజ్జి రవి, జిల్లా, మండల నాయకులు ముకిరాల మధువంశీ కృష్ణ, ప్రతాపరెడ్డి, భద్రయ్య, నందరాజు, లక్ష్మీ, రవి తదితరులు ఉన్నారు.

## ఆదర్శప్రాయుడు కుడిమేత సమ్మయ్య దొర

కాటారం, జూలై 5, ప్రభాతవార్త

బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి, గిరిజన పోరాట యోధుడు కుడిమేత సమ్మయ్య దొర సంవత్సరీకం కాటారం మండలంలోని ఆదివారంపేట గ్రామంలో బుధవారం నిర్వహిచగా ప్రజా సంఘాల నాయకులు పాల్గొని నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..ఈప్రాంత ఆదివాసీ సమస్యలపై పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, ఇరిగేషన్ ప్రాజెక్టులపై భూనిర్వాసితుల సమస్యలపై అనేకమైనటువంటి పోరాటాలు చేసినటువంటి మహోన్నతమైన వ్యక్తి కుడిమేత సమ్మయ్య దొర అని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గుంటి మల్లయ్య, పీక కిరణ్, బుర్రి శివరాజు, అక్కల బాపు, మల్లయ్య, ఆగండి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి నిర్మాణ స్థల పరిశీలన

కాటారం, జూలై 5, ప్రభాతవార్త



కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని బొమ్మన వాడలో ఎంపిటీసీ తోట జనార్ధన్ సూచన మేరకు రహదారి నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించినట్లు బుధవారం తెలిపారు. బొమ్మన వాడ నుండి ఆర్‌అండ్‌బి మంథని రోడ్డు వైపు వెళ్లుటకు రహదారికి అనుసంధానం చేయుట కోసం పరిశీలించినట్లు వెల్లడించారు. వార్డు మెంబర్ ఫక్షరం ఛైర్మన్ బుర్ర లక్ష్మణ్ గౌడ్, వార్డు సభ్యులు కొట్టె శ్రీహరి, బెడిక గౌరక్క, గంట శ్రావణ్ కుమార్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ పంటకు దరఖాస్తు గడువు పెంపు

**-మండల వ్యవసాయాధికారి కె.సతీష్**

మహాముత్తారం, జూలై 5, ప్రభాతవార్త

మండలంలో బోర్‌వెల్ సదుపాయం ఉండి, నీరు ఇంకి పోయే స్వభావం గల నేలలు ఉండి, చేనుకు రవాణ సదుపాయం ఉన్న రైతులు ఆయిల్ పామ్ పంట సాగుకు ఆసక్తి గల రైతులు దరఖాస్తులను సమీపంలోని రైతువేదికలో ఏఈఓలకు ఈనెల 30లోపు ఇవ్వాలని మండల వ్యవసాయాధికారి కె.సతీష్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు చేసే రైతులకు ఎకరంలో వేసేందుకు ఆయిల్ పామ్ మొక్కలపై రూ.11వేల సబ్సిడీ వస్తుందన్నారు. అంతర పంటల సాగు కోసం 4సంవత్సరాల వరకు ఎకరానికి రూ.16,800ఇస్తుందని తెలిపారు. లక్ష రూపాయలు విలువ చేసే డ్రిప్ పరికరాలు ఎస్సీ, ఎస్టీ రైతులకు 100% సబ్సిడీ, బిసీలకు 90% సబ్సిడీ, ఓసీలకు(5ఎకరాల లోపు) 90%సబ్సిడీ, 5ఎకరాలు దాటిన వారికి 80%సబ్సిడీ ఉంటుందన్నారు. ఆసక్తి గల రైతులు వారి యొక్క గ్రామ సమీపంలోని రైతు వేదికలో ఏఈఓ(వ్యవసాయ విస్తరణ అధికారి)లను సంప్రదించాలని తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ కొత్తపల్లి గ్రామ కమిటీ ఎన్నిక

**-అధ్యక్షునిగా చిలుముల అశోక్**

కాటారం, జూలై 5, ప్రభాతవార్త



యూత్ కాంగ్రెస్ కొత్తపల్లి గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య బుధవారం తెలిపారు. ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు మండలంలోని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలు, అనుబంధ కమిటీలను వేయడం జరుగుతుందని ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య తెలిపారు. కొత్తపల్లి యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షునిగా చిలుముల అశోక్, ఉపాధ్యక్షులుగా చిట్యాల చిరంజీవి, బోగిరి కేశవ్, యండి ఇమ్రాన్, ఉప్పుల రాజబాపు, బోగిరి రజనీకాంత్, బీసుల మనోహర్, బోగిరి శేఖర్, కాసర్ల రమేష్, ప్రధాన కార్యదర్శిగా ఉడే రవి, కోశాధికారిగా జంబుల స్వామి, పలుక స్వామి, కార్యవర్గ సభ్యులుగా బోగిరి శ్రీనివాస్, తోడె మహేష్, జంబుల కృష్ణ మనోహర్, తైనేని శ్రీను, మొగుర్ల బద్రి, బోగిరి సాత్విక్, గిరిగుల రామకృష్ణ, తోడె రణధీర్, సోదారి చిరంజీవి, సెగ్గెం వంశీకుమార్, తుమ్మ అజయ్ కుమార్, బోగిరి లక్ష్మన్, గిరిగుల శ్రీవేష్‌లను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో వారితో పాటు కొత్తపల్లి సర్పంచ్ అజ్మీర రఘురాం నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, డిసిస ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న, కొత్తపల్లి మాజీ సర్పంచ్ పాగే వీరమల్లు, కుంభం రమేష్ రెడ్డి, ఓంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**-ఏఎస్ఐ మధుసూదన్**

చిట్యాల, జూలై 5, ప్రభాతవార్త

సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ మధుసూదన్ అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళశాలలో సైబర్ నేరాలపై పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ..సెల్‌ఫోన్లకు తెలియని నంబర్‌లతో కాల్స్ వస్తే స్వీకరించరాదని తెలిపారు. ఓటీపీలు, ఆధార్, బ్యాంకు ఎటిఎం పిన్‌కోడ్‌లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు చెప్పరాదని సూచించారు. వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. గుర్తు తెలియని వ్యక్తుల కాల్స్ వస్తే 1930, 100కాల్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు. అప్రమత్తతతోనే సైబర్ నేరాలను అరికట్టవచ్చని అన్నారు. సమావేశంలో ప్రిన్సిపాల్ శరధృతి, కానిస్టేబుల్స్ లాల్‌సింగ్, అస్లం జానీ, మమత, కళశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి మోడి పర్యటన సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలి

**- కలెక్టర్ సిక్తాపట్నాయక్**

ప్రభాతవార్త- హన్మకొండ:

ఈ నెల 8వ తేదిన విచ్చేస్తున్న ప్రధానమంత్రి మోడీ పర్యటన సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రధానమంత్రి పర్యటనపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 8న వస్తున్న ప్రధాని పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు కచ్చితంగా విధులు నిర్వహించాలన్నారు. హైదరాబాద్ నుండి నేరుగా ఉదయం 9.35 గంటలకు చేరుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు పాల్గొంటారని అన్నారు.



అనంతరం మధ్యాహ్నం 12.15 నిమిషాలకు హన్మకొండ నుండి బయలుదేరుతారని అన్నారు. పోలీస్ శాఖ తగిన భద్రత శాంతి భద్రతలు, ట్రాఫిక్, బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. తగినన్ని అగ్నిమాపక వాహనాలు పరికరాలు, యంత్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది, అంబులెన్స్, ఇతర సౌకర్యాలను సిద్ధంగా ఉంచాలని కోరారు. వేదికల వద్ద అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశించారు.




## డాక్టర్ బోరగాల రాజమోహన్‌కు సన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 5 ప్రభాతవార్త :



జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు న్యూరో సర్జన్ డాక్టర్ బోరగాల రాజమోహన్‌కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ బైరి లక్ష్మీనారాయణ, లయన్స్‌క్లబ్ గవర్నర్ లయన్ వెంకటేశ్వరరావు, ఇతర లయన్స్‌క్లబ్ అధికారులు, ఐఎంఏ ప్రముఖులు పాల్గొన్నారు.

## బీఆర్ అంబేద్కర్ అధ్యయన కేంద్రం సంచాలకులుగా డాక్టర్ రాజ్‌కుమార్

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 5 ప్రభాతవార్త :



కేయూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అధ్యయన కేంద్ర సంచాలకులుగా హిస్టరీ టూరిజం మేనేజ్మెంట్ ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ సిహెచ్.రాజ్‌కుమార్‌ను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు ఉత్తర్వులుజారీచేశారు. డాక్టర్ ఈ పదవిలో ఒక సంవత్సర కాలంపాటు ఉంటారని, ప్రస్తుత సంచాలకులు డాక్టర్ ఎల్పి.రాజ్‌కుమార్ నుంచి బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు. పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ రాజ్‌కుమార్‌ను అభినందించారు.

## అమెరికా వర్జీనియాలో ఘనంగా ఎర్రబెల్లి జన్మదిన వేడుకలు




ప్రభాతవార్త- హన్మకొండ:

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదిన వేడుకలు అమెరికాలోని వర్జీనియాలో సినీ నిర్మాత దిల్ రాజు, అభిమానులు బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సెల్ శ్రేణులు తానా ప్రతినిధులు తదితరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నా జన్మదిన వేడుకలు చేస్తున్న ఎన్ఆర్ఐ మిత్రులు, ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్క ఎన్ఆర్ఐ కుటుంబాన్ని కాపాడుకుంటానన్నారు. ప్రభుత్వం తరుపున ఏ సహాయం కావాలన్న అందించే బాధ్యత నిదే అన్నారు. నా జన్మదిన వేడుకలు ఏర్పాటు చేసిన ప్రతి ఒక్కరికి మరోసారి పేరు పేరును మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

**-రెండు కోట్ల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి**

**-ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్**

ప్రభాతవార్త- హన్మకొండ:




బుధవారం రోజున ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హంటర్ రోడ్డు రాజ్‌హోటల్ దగ్గర ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి సంవత్సరము రెండు కోట్ల ఉద్యోగాలను భర్తీ చేస్తాము అని హామీ ఇచ్చి ఇప్పటి వరకు ఉద్యోగాలను భర్తీ చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతిని మోసం చేయడం జరిగిందని మంద నరేష్ ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రభుత్వం యూనివర్సిటీలలో ఎస్సీ ఎస్టీ రిసెర్చ్ స్కాలర్ విద్యార్థులకు ఫెల్లోషిప్‌లను రద్దు చేయడం జరిగిందని బిజెపి ప్రభుత్వం సంస్థలని ప్రైవేటీకరణ చేసి కార్పొరేట్ రంగానికి కొమ్ముకాస్తుందని అన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలనే ఆలోచన చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి పాలిస్తున్న రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం మరోసారి కేంద్రంలో అధికారములోకి వస్తే దేశంలో ప్రజలకు ఇబ్బందులు కలుగుతుందని అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి రెండు కోట్ల ఉద్యోగాలను భర్తీ చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎసబీఎస్ఎఫ్ నాయకుడు మధుగౌడ్, ప్రదీప్‌సాయి, కార్తిక్, కిరణ్, వెంకట్, సురేష్‌రాజ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు నివాసస్థలాల దరఖాస్తుల స్వీకరణ

ప్రభాతవార్త- హన్మకొండ:

గ్రేటర్ వరంగల్ పరిధిలో ప్రెస్ క్లబ్‌లో ఉదయం 10గంటలకు దరఖాస్తుల స్వీకరణకు సిక్స్ మెన్ కమిటీ కన్వీనర్ బీఆర్ లెనిన్ కో కన్వీనర్ వేముల నాగరాజుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాకతీయ ఏకశిల జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలలో సభ్యులుగా లేని ఐదు ఏళ్లకు పైగా నగర పరిధిలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు తమ దరఖాస్తులను రేపు గురువారం 6వ తేది సాయంత్రం ఐదు గంటల లోగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో అందజేయాలని సిక్స్‌మెన్ కమిటీ కన్వీనర్ బిఆర్ లెనిన్ విజ్ఞప్తి చేశారు. దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని విశేష స్పందన వచ్చింది. ఈ రోజు సాయంత్రం ఐదు గంటల వరకు 140 దరఖాస్తులు కమిటీకి అందాయి.

## సోషల్ సైన్స్ డీన్ ఆచార్య మనోహర్‌కు సన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 5 ప్రభాతవార్త :



నూతనంగా సోషల్‌సైన్స్ విభాగాల డీన్‌గా నియమితులైన ఆచార్య టి.మనోహర్‌ను పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగ అధిపతి ఆచార్య టి.యాదగిరిరావు, పాఠ్యప్రణాళిక అధ్యక్షులు ఆచార్య పి.శ్రీనివాసరావు సన్మానించారు. నూతనంగా వసతి గృహ సంచాలకులు అయిన ఆచార్య వై.వెంకయ్యను సిబ్బంది సన్మానించారు. నూతనంగా బీసీసెల్ సంచాలకులుగా నియమకం పొందిన ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్‌ను పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆయనను అభినందించారు.

## ప్రశాంతంగా పీజీ నాల్గవ సెమిస్టర్ పరీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 5 ప్రభాతవార్త :

కేయూ పీజీ నాల్గవ సెమిస్టర్ ప్రశాంతంగా ప్రారంభమైనట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 95శాతం విద్యార్థులు హాజరైనట్లు ఆయన తెలిపారు. నేడు క్యాంపస్‌లోని పలు విభాగాలను ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.జ్యోతితో కలిసి పరిశీలించారు.

## ఎస్సీ,ఎస్టీ సెల్ సంచాలకులు డాక్టర్ కర్రె సదాశివకు అభినందనలు

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 5 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ ఎస్సీ,ఎస్టీసెల్ సంచాలకులుగా నియమించబడ్డ డాక్టర్ కర్రె సదాశివకు ఆచార్య బన్న ఐలయ్య పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపి ఆశీర్వదించారు. కేయూ కాంట్రాక్టు అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ కరుణాకర్‌రావు, డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్, డాక్టర్ చిర్ర రాజు, డాక్టర్ భిక్షపతి, ఇతర అధ్యాపకులు, పలు విద్యార్థి సంఘాల నేతలు పాల్గొన్నారు.

# హెల్త్ హబ్‌గా నర్సంపేట

**- మెడికల్ కాలేజీ మంజూరి**

**- ఫలించిన ఎమ్మెల్యే పెద్ది కృషి**

**నర్సంపేట, జులై 5, ప్రభాతవార్త**

నర్సంపేట నియోజకవర్గం హెల్త్ హబ్‌గా మారుతుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వదంతో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విజన్‌లో భాగంగా నర్సంపేట పేదలకు హైదరాబాద్ కార్పొరేట్ స్థాయి ఆసుపత్రుల్లో దొరికే వైద్యం నర్సంపేటలో పేదలకు ఉచితంగా అందనుంది. అంతేకాకుండా నర్సంపేటలో వైద్య కళాశాల ఏర్పాటుకు వేగంగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. నర్సంపేట నియోజకవర్గంలో ఇప్పటికే జిల్లా ఆసుపత్రి నిర్మాణం పూర్తికావస్తుంది. అంతేకాకుండా మరో 50 పడకల కోసం 30 కోట్లతో క్రిటికల్ కేర్ సెంటర్ ఏర్పాటు కానుంది. ఈ ఆసుపత్రి, మెడికల్ కళాశాల దృష్టిలో ఉంచుకొని ముందస్తుగానే దాతల సహకారంతో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి స్థలాన్ని సేకరించడం ఆయన దూర దృష్టి విజన్‌కు నిదర్శనం. ఇటీవల డయగ్నిక్ సెంటర్ వర్చువల్‌గా మంత్రి హరీష్ రావు సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టిలో ఈ అంశం ఉందని, మెడికల్ కళాశాల ఏర్పాటు కృషి చేస్తమని సానుకూలంగా స్పందించారు. ఎండ్లత ˇరబడి ఈ ప్రాంతాన్ని ఏలినోళ్లు ఆసుపత్రిలో వసుతులే కల్పికుంటే ఒక్కసారి ఎమ్మెల్యే అవగాహన జిల్లా ఆసుపత్రి, డయాగ్నోస్టిక్స్ సెంటర్, బస్తీ దవాఖానా ఇలా అనేక రకాల వైద్య వసతులు, మెడికల్ కళాశాల తీసుకు వస్తున్నారు పెద్ది సుదర్శన్‌రెడ్డి. ఇలాంటి ఎమ్మెల్యే ఉండటం ఈ ప్రాంత ప్రజల అదృష్టం



తర్వాలో ఈ ప్రాంత ప్రజలకు వైద్య విద్యను అభ్యాసించాలనుకునే యువతకు ఒక గుడ్‌న్యూస్ మెడికల్ కళాశాల ఏర్పాటుతో అందనుంది. ఇది ముమ్మాటికి ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వం. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి విజన్ దూరదృష్టికి నర్సంపేట ప్రజల పట్ల ఉన్న ప్రేమకు నిదర్శనం. ఇది పెద్ది సాధించిన విజయమన్నారు.

# ప్రజలను మభ్యపెడుతున్న పార్టీల నాయకులు

**నర్సంపేట, జులై 5, ప్రభాతవార్త**

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ పార్టీలు తెలంగాణ ప్రజలను మభ్య పెడుతున్నాయని ఆర్‌పిఐ రాష్ట్ర కార్యదర్శి జన్ను సాంబయ్య అన్నారు. బుధవారం నర్సంపేట ఆర్‌ఎన్‌బి గెస్ట్ హౌస్‌లో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆర్‌పిఐ ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకుల సమావేశం జరిగింది. జన్నవరం లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆర్‌పిఐ రాష్ట్ర కార్యదర్శి జన్ను సాంబయ్య, తెలంగాణ మాల మాహానాడు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు బందెల యాదలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా జన్ను సాంబయ్య మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో రాబోయే



అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ పాలక పార్టీలు నాయకులు తెలంగాణ ప్రజలను మభ్య పెడుతూ అమలుకు సాధ్యం కానీ ఉచిత హామీలు చూపించి ఓట్లు దండుకునే రాజకీయ నాయకులకు రాజకీయ గుణపాఠం చెపుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బహుజన వర్గాల ప్రజలు ఓటు చైతన్యం కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉంది అని ఆ దిశగా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల మానిఫెస్టోను రూపొందించి ప్రజల్లోకి వెళ్లాలని సంకల్పంతో బుధవారం జరిగిన సమావేశంలో ఆర్‌పిఐ మానిఫెస్టోని విడుదల చేశారు. పార్టీ మానిఫెస్టో రాజ్యాంగ హక్కులను అమలు చేస్తూ ప్రజలకు అవసరం అయిన విషయాలను పొందవరచడం జరిగినది. కావున రాబోయే ఎన్నికలల్లో రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక ప్రజా సంఘాల మైనార్టీ వర్గాలతో కలిసి పని చేస్తూ బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా పని చేయాలని రాష్ట్ర న్యాయకత్వం నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్‌పిఐ ముఖ్య నాయకులు గాదె రాములు, గుగులోతు సోని, పోలేపాక అజయ్, అబ్రహం, భూక్య అనసూర్య, చిలుముళ్ల పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ పాలనే

**-మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



**నెక్కొండ, జులై 5, ప్రభాతవార్త**

దేశంలో, రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ పాలన అని ఏఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. బుదవారం నెక్కొండ మండలంలోని రామన్నకుంటతండా, అమీన్‌పేట, టీకేతండా, గ్రామల్లో దొంతి జోడో యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ప్రజలు దొంతిని ఆహ్వానించి తమ ఆట పాటలతో కోలాటలతో పాదయాత్రలో సందడి చేశారు. ఈ యాత్రలో దొంతి మాట్లాడుతూ గిరిజులకు పోడు భూముల పట్టాలు, ఇదిరమ్మ ఇళ్లు కట్టుకోవడానికి ఐదు లక్షల సాయం, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, విద్యార్థులకు ఫీజురియంబర్స్మెంట్, రైతులకు గిట్టుబాటు ధర, ఆడపడుచులకు 500లకే గ్యాస్‌సిలెండర్, ఉపాధిహామి పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయడం భూమి ఉన్న రైతుతో పాటు కౌలు రైతుకు సంవత్సరానికి 15000 ప్రతి ఎకరాకు సాగునీరు దరణి పోర్టలన రద్దు చేసి సరికిత్త రెవిన్యూ వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా కాంగ్రెస్ పర్టీ ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రచకొండ రఘు, మండల నాయకులు ఈదునూరి సాయికృష్ణ, నెక్కొడ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం ప్రశాంత్, డెక్క రవి, డెక్క సాయిరాజు, సలుగు మహేషన చిలుపూరి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేర బూత్ సబ్ సే మాజ్ బూత్ కార్యక్రమ కరపత్రాల పంపిణీ

**నర్సంపేట, జులై 5, ప్రభాతవార్త**

పట్టణంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ కూనమళ్ళ పృధ్వీ రాజ్ అధ్యక్షతన 161,162,163 బూత్‌లలో బూత్ అధ్యక్షులు, వారి కమిటీ సభ్యులతో అల్పాకాళిక విస్తరణ కోడె అశోక్ బూత్ పరిస్థితి ,బూత్ స్థాయిలో గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ 9 ఏండ్ల పాలన కరపత్రాలను బుధవారం పంచడం జరిగింది. అదేవిధంగా పట్టణ కమిటీ అధ్యక్షులు బాల్నే జగన్ ఇంటింటి ప్రచారంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరిస్తూ నరేంద్రమోడీకి మద్దతు తెలపాలని కోరడమైనది. ప్రపంచ దేశాలు దేశ ప్రధాని నరేంద్రమోడీని బాస్‌గా భావించి తన అడుగుజాడలో నడవాలని కోరుకుంటున్నారని ఆయన అన్నారు. 161 బూత్ అధ్యక్షులు ఠాకుర్ విజయ్ సింగ్, 162 బూత్ అధ్యక్షులు వల్లజీ నరేందర్, 133 బూత్ అధ్యక్షులు యాదగిరి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట బిజెపి ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజేందర్, వరంగల్ జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, ఎస్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దుగ్యాల సమ్మయ్య, నర్సంపేట యువ మోర్చా అధ్యక్షులు గూడూరు సందీప్, శక్తి కేంద్ర ఇంచార్జ్ కూనమాళ్ళ పృధ్వీ, 162 బూత్ అధ్యక్షులు వల్లజీ నరేందర్, 161 బూత్ ప్రదాన కార్యదర్శి వెంగల సురేష్, బిజెపి సీనియర్ నాయకులు చిన్న రవీందర్ సింగ్, శివాంజన్ సింగ్, ఠాకూర్ చందు సింగ్, నల్ల సోమన్న, పద్మ తదితరులు పాల్గొన్నారు.



నర్సంపేట వార్త

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి



**నర్సంపేట, జులై 5, ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల స్కూల్‌లలో విక్రయిస్తున్న పుస్తకాలు కౌంటర్‌లను సెజ్ చేయాలని నర్సంపేట ఎంఈఓ కార్యాలయ అధికారికి ఏఐఎస్‌బి నర్సంపేట ఇంచార్జ్ వరంగల్ జిల్లా నాయకులు బానోతు పూర్ణచందర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట మండలంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్ట రాజ్యంగ అనధికారికంగా లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల నుండి ఫీజుల దోపిడి చేస్తున్నారని ఆయన అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం అయి దాదాపు నెల గడుస్తున్నపటికీ ఇప్పటివరకు పూర్తి స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఆయన విమర్శించారు. తక్షణమే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కలిస్తూ పూర్తిస్థాయి పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల పాఠశాల ఆవరణలో విక్రయిస్తున్న పాఠ్యపుస్తకాల కౌంటర్లను తక్షణమే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌బి నాయకులు పవన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్,పలకలు పంపిణీ



**నర్సంపేట, జులై 5, ప్రభాతవార్త**

కీర్తిశేషులు శ్రీరామోజు శ్రీధర్ పుట్టిన రోజు సందర్భంగా వారి సోదరులు మురళీ ఆధ్వర్యంలో 14వ వార్డు కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్ చేతుల మీదుగా బుధవారం రామాలయం పాఠశాలలోని విద్యార్థులకు మరియు అంగన్వాడీ కేంద్రంలోని ప్రీస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు 120 నోట్ బుక్స్ మరియు 30 పలకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 14వ వార్డు కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్ మాట్లాడుతూ శ్రీధర్ చనిపోయి 17 సంవత్సరాలైనా ప్రతి సంవత్సరం వారి పుట్టిన రోజు సందర్భంగా ఏదో ఒక రూపంలో కార్యక్రమాలు తీసుకుంటున్నందుకు కుటుంబ సభ్యులను అభినందించి పాఠశాల విద్యార్థులకు, అంగన్వాడీ విద్యార్థులకు ఈ విధంగా నోట్ బుక్కులు, పలకలు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వర్ధెల్లి సతీష్ కుమార్, ఉపాధ్యాయులు రవీందర్, వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్స్ నల్ల భారతి, గౌసియా, ఆయా సునీత, గడ్డం భవాని, ఆబోతు రాజు యాదవ్, మధు, కార్తీక్, గగన్, పవన్, సాయి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ములుగు బిఆర్ఎస్‌కు పెద్ద దిక్కెవరు ?

**జిల్లా అధ్యక్ష పదవి రేసులో 10 మంది పైనే**
**యువ నాయకుడినే నియమించే యోచనలో పార్టీ**
**మరో వారం రోజుల్లో జిల్లా అధ్యక్షుడి నియామకం ?**
**మంత్రి సత్యవతి రాథోడ్ ఆధ్వర్యంలో త్వరలో మీటింగ్**

**ములుగు, జూలై 5, ప్రభాతవార్త :**
ములుగు భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి పెద్ద దిక్కు ఎవరనేది పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ములుగు జిల్లాలో జిల్లా అధ్యక్ష పదవిపై ఎక్కడ చూసినా అదే చర్చ జరుగుతుంది. గతంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు, ములుగు జడ్పీ చైర్మన్‌గా ఎంతో సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వహించిన కుసుమ జగదీశ్వర్ అకాల మరణం చెందడంతో పార్టీకి తీవ్ర నష్టం జరిగింది. ఈ సారి జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓటమి పాలుచేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి ములుగు జిల్లాలో గులాబీ జెండా ఎగురవేయాలనుకునే సమయంలో జడ్పీ చైర్మన్ మృతి చెందడం పార్టీకి ఆశనిపాతంగా మారింది. జగదీశన్న జిల్లా ప్రజలతో పాటు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులతో ఎంతో సన్నిహితంగా ఉంటూ పార్టీ పటిష్టతకు అహర్నిశలు పాటుపడ్డారు. నిగర్విగా ఉంటూ అందరిని అన్నా, తమ్ముడు అని చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరిని పలకరిస్తూ అందరి మన్ననలు పొందారు. ఈ నేపథ్యంలో జడ్పీ చైర్మన్ కీ.శే. జగదీశన్న లాంటి వ్యక్తి కోసం పార్టీ అధిష్టానం గాలిస్తున్నారు. ప్రస్తుతం ములుగు జిల్లాలో ఉన్న 9 మండలాల్లో అర్ధ బలం, అంగ బలంతో పాటు పార్టీలో మంచిపేరున్న వ్యక్తికి పార్టీ జిల్లా అధ్యక్ష పదవిని కట్టబెట్టాలని పార్టీ అగ్ర నాయకత్వం ఉన్నట్లు తెలుస్తుంది. మరో ఆరు నెలల్లో ఎన్నికలు సమీపస్తుండడం, ములుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత ఎమ్మెల్యే సీతక్కను ఎదుర్కొనే బలమైన నాయకుడికై బిఆర్ఎస్ పార్టీ చూస్తున్నట్లు సమాచారం. ములుగు జిల్లాలో బిఆర్ఎస్ పార్టీకి భారీ ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ, గతంలో మాజీ మంత్రి స్వర్గీయ చందూలాల్ పై ఉన్న వ్యతిరేకత కారణంగా ఓటమి పాలయ్యారు. ఈసారి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే సీతక్కను ఎదుర్కొని ఆమెను ఓడించే దిశగా కృషి చేసే నాయకుడు కావాలని పార్టీ అధిష్టానం వేచి చూస్తున్నారు. ములుగు జిల్లా అధ్యక్ష పదవిని కట్టబెట్టే విషయంలో బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆచితూచి అడుగులు వేస్తున్నారు. జడ్పీ చైర్మన్ మృతి చెందిన తర్వాత పార్టీని ముందుండి నడిపించే నాయకుడు ఎవరనేది, ఎవరికి పదవిని అప్పగించాలి, సమర్ధులెవరనే దానిపై జిల్లా ఇంచార్జ్ మంత్రి సత్యవతి రాథోడ్ తో పాటు మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావులు మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి ఆయన ఆదేశంతో జిల్లా అధ్యక్షుడిని నియమించనున్నారు. ఇప్పటికే ములుగు జిల్లాలోని తొమ్మిది మండలాల్లోని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుమారు 10 మందికి పైగానే జిల్లా అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు. జిల్లా పార్టీ అధ్యక్ష పదవిని ఆశిస్తున్న ఆశావహులను సమన్వయ పరిచి, పార్టీ సీనియర్ల సలహాలు సూచనలతో అందరిలో ఎవరు సమర్ధులనే విషయంపై చర్చించి పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకోనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# అందరి ఆశీస్సులతో ఎమ్మెల్యేగా పోటీ చేస్తా

**ఈ నెల 9న డిఎల్ఆర్‌లో ఆత్మీయ సమ్మేళనం**
**ఆత్మీయ సమ్మేళనానికి అందరు హాజరుకావాలి**
**మున్సిపల్ కమీషనర్ (వీఆర్ఎస్) భూక్య దేవ్‌సింగ్**



**ములుగు, జూలై 5, ప్రభాతవార్త :**
అందరి ఆశీస్సులతో ములుగు ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని మున్సిపల్ కమీషనర్ (వీఆర్ఎస్) భూక్య దేవ్‌సింగ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన బుధవారం ప్రభాతవార్తతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 9న డిఎల్ఆర్‌లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశానని, ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆత్మీయ సమ్మేళనంలో విద్యార్థులు, యువతీ యువకులు, మహిళలు, మేధావులు, విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థి దశనుండే ప్రజాసేవ చేయడమే లక్ష్యంగా ఉన్నానని, అందులో భాగంగానే 16 సంవత్సరాల సర్వీసు ఉన్నప్పటికీ మున్సిపల్ కమీషనర్ ఉద్యోగం త్యాగం చేసి ప్రజల్లోకి వచ్చానని తెలిపారు. అందరి సలహాలు సూచనలతో భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుటకై ఈ కార్యక్రమం చేపట్టానని పేర్కొన్నారు. ములుగు నియోజవర్గంలో చారిత్రాత్మక మార్పు తీసుకు వచ్చేందుకు తన జీవితాన్ని త్యాగం చేస్తానని ఆయన అన్నారు. గత రెండేళ్లుగా ములుగు జిల్లాలో పర్యటిస్తూ వేలాది మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశానని, నిరుద్యోగులకు సైతం పోటీ పరీక్షల నిమిత్తం స్టడీ మెటీరియల్‌ను అందజేశానని ఆయన పేర్కొన్నారు. ములుగు ఏజెన్సీ గిరిజన ప్రాంతమని, పర్యావరణ పరిరక్షణకు ప్రజలకు జ్యూట్ బ్యాగులు అందజేసి వారిలో అవగాహన తీసుకువచ్చానని దేవ్ సింగ్ అన్నారు. తాను ఒక నిబద్ధత కలిగి ఉండి ప్రజల యోగ క్షేమాల కోసం అహర్నిశలు కష్టపడతానని ఆయన తెలిపారు. ఏ రాజకీయ పార్టీలో తాను చేరాలని అనుకోవడం లేదని, ఎవరైనా తనను గుర్తించి ఎమ్మెల్యే టికెట్ ఇస్తానంటే ఆ పార్టీలో చేరి ప్రజలకు సేవ చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ములుగు నియోజకవర్గంలోని ప్రజలను రాజకీయ చైతన్యం చేసి వారిని సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు.

# 46 జీవోతో ములుగు జిల్లాకు తీరని అన్యాయం

**నిరుద్యోగులకు శాపమైన జీవోను రద్దు చేయాలి**
**కాంగ్రెస్ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి**
**ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క**

**ములుగు, జూలై 5, ప్రభాతవార్త :**
నిరుద్యోగులకు శాపంగా మారిన జీవో నెంబర్ 46ను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాటాడారు. రాహుల్ గాంధీ పై మాటల దాడి చేస్తూ మంత్రులు కాలంగడుపుతున్నారని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లేకుంటే సోనియమ్మ లేకుంటే, రాహుల్ గాంధీ చొరతోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర వచ్చిందని ఆమె తెలిపారు. జీఓ నెంబర్ 46 కారణంగా ములుగు జిల్లాకు తీరని నష్టం జరిగిందని, ఈ జీవోను రద్దు చేసి ప్రజలు న్యాయం చేయాలని అన్నారు. జీవో నెంబర్ 317 ను తీసుకు వచ్చి ఎక్కడివాళ్ల అక్కడే అని ఉద్యోగ కుటుంబాలను ఆగం చేస్తున్నారని ఆమె ఆవేదన చెందారు. తెలంగాణ వచ్చిన కూడా ఉద్యోగాలు రాక నిరుద్యోగులు ఇబ్బంది పడుతున్నారని, ఎంతో మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని సీతక్క పేర్కొన్నారు. 46 జీవో కారణంగా పోలీస్ నోటిఫికేషన్‌లో ములుగు జిల్లాకు కేవలం 2 శాతం మాత్రమే అర్హత సాధించే పరిస్థితి వచ్చిందని ఆమె ఆవేదన చెందారు. ఈ సమావేశంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బానోతు రవి చందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, కొత్తగూడ ఎంపీపీ విజయ రూప్‌సింగ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి, ఎంపీటీసీ మావురుపు తిరుపతిరెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ములుగు వార్త

## ములుగు మెడికల్ కాలేజి మంజూరుకు జీఓ జారీ

**కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**
**కేసిఆర్, హరీష్‌రావులకు కృతజ్ఞతలు**
**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్**



**ములుగు, జూలై 5, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేయగా, బుధవారం జీవో జారీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన తో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు సిఎం తో పాటు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. బాదం ప్రవీణ్ మాట్లాడుతూ ములుగు జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నో అభివృద్ధి పథకాలు మంజూరు చేశారని ఆయన పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలు అనారోగ్యంతో బాధపడకుండా అన్ని రకాల వైద్య సాదుపాయాలు కల్పించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు మసరగాని వినయ్ కుమార్, మాడ్గుల రమేష్, లింగాల రమణా రెడ్డి, రాసమళ్ల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘీక శక్తులకు అశ్రయం ఇవ్వద్దు

**సిఐ శివప్రసాద్**



**వెంకటాపురం(నూగూరు), జూలై 05, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పెంకవాగు గ్రామంలో భుధవారంనాడు స్దానిక పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులతో సిఐ కాగితోజు శివప్రసాద్ మాట్లాడుతూ ఏమైన పిర్యాదులు ఉంటే నేరుగా పోలీస్‌స్టేషన్‌కి వచ్చి పిర్యాదు చేయవచ్చు అని అసాంఘీక శక్తులకు అశ్రయం ఇవ్వద్దు అని గ్రామస్తులకు సూచించారు. చట్ట వ్యతిరేఖ కార్యకలపాలకు పాల్పడితే శిక్ష అనుభవించాల్సి వస్తుంది అని గ్రామీణ యవత సన్మార్గంలో పయనించి మంచి భవిష్యత్‌కి బాటలు వేసుకోవాలన్నారు పలు అంశాలపై గ్రామస్తులకు అవగహన కల్పించారు ఈకార్యక్రమంలో అయనతో పాటు ఎస్సై కోప్పుల తిరుపతిరావు, సీఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గోన్నారు.

# కాగితాలపైనే... కార్యరూపం..?

-మేడారం మహాజాతర సమీపిస్తుంటే అధికారుల నిర్లక్ష్యం

-ఆరు నెలల ముందుగానే ప్రతిపాదనలు పంపించని అధికారగణం

-మంత్రి ఆదేశించినా పట్టింపులేనట్లుగా ఆయా శాఖల అధికారులు

-ఇప్పటికైనా ప్రతిపాదనలు కార్యరూపం దాల్చేనా ..?





మేడారం, ప్రభాతవార్త :

మేడారం మహాజాతర సమీపిస్తుంది. అధికారులలో ఉలుకు పలుకు లేకుండా పోయింది. మేడారంలో సమీక్ష నిర్వహించినా గిరిజన మంత్రి సత్యవతిరాథోడ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. జాతర ఆరు నెలల ముందుగానే ఆయా శాఖల అధికారులు పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించమని కలెక్టర్ కృష్ణఆదిత్య ఆదేశించారు. అయినప్పటికి అదేమీ పట్టనట్లుగా ఉంటున్నారు. తొందరగా నిధులు మంజూరు చేసేందుకు అవకాశం ఉంటుంది. మహాజాతర ఇంకా ఏడు నెలలే ఉంది. అధికారులు మాత్రం ప్రతిపాదనలు కాగితాలకే పరిమితం చేశారనే విమర్శలు వస్తున్నాయి. మేడారంలోని ఐటిడిఏ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన జాతర సమీక్షలో ఎవరెవరు ప్రతిపాదనలు రూపొందించారో చూపించమని కోరగా అధికారులు మాత్రం ఒకరి ముఖం మరొకరు చూసుకున్నారు. ఈ విషయాన్ని పసిగట్టిన మంత్రి సత్యవతిరాథోడ్ అసహనం వ్యక్తం చేయడం జరిగింది. వారంలోగా ప్రతిపాదనలు సిద్ధం చేసి చూపించాలని ఆదేశించారు. సమీక్ష నిర్వహించి మూడు రోజులు దాటుతున్నప్పటికి అధికారుల్లో నిర్లక్ష్యమే కనిపిస్తుంది.

-ఇప్పటికైనా కార్యరూపం దాల్చేనా ..?

మహాజాతరకు పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపించేందుకు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఏ ఏ పనులు చేపట్టేది .. అధికారులు మేడారం పరిసరాలలో పర్యటించకపోవడం పలు నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని అంటున్నారు. పాత ప్రతిపాదనల్లో మార్పులు, చేర్పులు చేసి పంపిద్దామనే ఆలోచనలో అధికారులు ఉన్నట్లు తెలుస్తుంది. ఇదే దోరణిలో ఐటిడిఏ అధికారులు ఉన్నారనే విమర్శలు వస్తున్నాయి. ఏది ఏమైనప్పటికి జాతర పనుల నిర్వహణను పరిశీలించాల్సి ఉండగా గిరిజన మంత్రి ఐటిడిఏ అధికారులు బాధ్యతలు అప్పగించారు. అయినప్పటికి ఐటిడిఏ అధికారుల్లో చలనం లేకుండా పోయింది.

-జాతర నిధులు పెంచాలి

వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరిగే మహాజాతరకు నిధులు పెంచాలని గిరిజన సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు కోరుతున్నప్పటికి అధికారుల్లోను ఎలాంటి చలనం కనబడడం లేదంటున్నారు. గడిచిన 5 సంవత్సరాల కాలంగా నిధులను తగ్గిస్తూ వస్తున్నారని సౌకర్యాలు బాగా ఉన్నాయని, భక్తులు రద్దీ పెరిగిందని, ఇక్కట్లకు గురవుతున్నారని తెలిపినప్పటికి నిధులను తగ్గించడం ప్రశ్నార్థకరంగా మారిందని ఆరోపణలు వస్తున్నాయి. వచ్చే ఏడాది 2024 మహాజాతరకైనా రూ.200ల కోట్లకు జాతర నిధులు పెంచాలని గిరిజన ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

# సభలకు సతులు... విందులకు పతులు!?

-ఇది పరకాల కౌన్సిలర్ల వ్యవస్థ

-ప్రజా సమస్యలపై స్పందన కరువు!

పరకాల– ప్రభాతవార్త:

పరకాల పురపాలక సంఘంలో కౌన్సిలర్ల వ్యవస్థ రేటూ సపరేటు. ప్రజా సమస్యలపై వారికి ఏవగింపు చెప్పిన పట్టించుకోరు. సతులు పదవుల్లో ఉన్నా పతులదే ఇక్కడ ఆడంబరం. సతులు పదవుల్లో ఉండగా వారు సభల్లో పాల్గొనడానికి పరిమితులు అయితే పతులు మాత్రం వినోదాల్లో జల్సాలకు అర్హులు. పరకాల, పురపాలక సంఘం చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం చేయడానికి ఒక కౌన్సిలర్‌కు రూ.10లక్షలు ఆఫర్ చేశారు. అలాగే ప్రతి కౌన్సిలర్‌కు రూ.ఐదు లక్షలు ఇస్తామని ఒక ప్రధాన పార్టీ బంపర్ ఆఫర్ ప్రకటించింది. కాగా చైర్మన్ పదవి దళిత వర్గానికి చెందిన మహిళ రిజర్వ్ చేయబడింది





కావడంతో ఆ మహిళను తమ వైపు తిప్పుకోవడానికి రూ. 20లక్షలు ఇస్తామని లాబీని ఏర్పాటు చేసింది. అయితే ఆ పార్టీకి చెందిన అధినేత గుర్తుంచి పుట్టిన రోజు వేడుక పేరిట కౌన్సిలందర్ని విహార యాత్రకు వెళ్ళేలా ప్లాన్ చేయడం గమనార్హం. సతులకు బదులు పతులు విహారయాత్రలో మేడారంలకు తరలివెళ్లారు. విందుల్లో చిందులు వేసి దూషనలతో పాటు కుమ్ములాడుకున్నారు. అలాగే ఒక మహిళా నాయకురాలు పుట్టిన రోజు సందర్భంగా ఆమె వద్ద విందు కోసం రూ.20 వేలు తీసుకొని నడికూడ మండలం చౌటపర్తి గుట్టలో విందు ఏర్పాటు చేసుకున్నారు. అదే మహిళా శుభాకార్యం పేటిక ఐటీవల రెండో రోజు మిగిలి ఉన్న మాంసాన్ని వండి కౌన్సిలర్ ఎందుకు ఆ మహిళా నాయకురాలు ఆహ్వానించింది. దాంతో ఒక మహిళా కౌన్సిలర్ భర్తకు చెందిన వాహనంలో కౌన్సిలర్ల తరలివెళ్లి విందులో భాగస్వాములు అయినారు. ఆ విందు ఏర్పాటు చేసిన నాయకురాలు ఒంటరి మహిళా కావడం గమనార్హం. అంతేకాకుండా ఎవరికైనా ఏదైనా పని కావాలని సతులైన కౌన్సిలర్ భర్తలకు విందు ఏర్పాటు చేయాల్సిందే. వీరందరికి ఇప్పటికీ ఒక కౌన్సిలర్ భర్త వాహనాన్ని సమకూర్చుతుండడం ఇక్కడ చర్చనీయాంశంగా మారింది. వారికి విందులపై ఉన్న మక్కువ తమ పరిధిలోని సమస్యలపై లేకపోవడం వరకాల ఉన్న మక్కువ తమ పరిధిలోని సమస్యలపై లేకపోవడం వరకాల పురపాలక సంఘం పరిధిలోని ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం అని తలలు బాదుకుంటున్నారు.

## సుభద్ర మృతదేహానికి పోస్టుమార్టం

బచ్చన్నపేట, జూలై 5 ప్రభాతవార్త :

మండలంలోని సదాశివపేటలో హత్యకు గురైన గుండని సుభద్ర మృతదేహానికి నేడు(గురువారం) తిరిగి రీ పోస్టుమార్టం నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఈ హత్యకు పాల్పడ్డ నిందితులు గిరబోయిన అంజయ్య, సుపారి గ్యాంగ్‌ను అరెస్టు చేసి జైలుకు పంపించిన విషయం విధితమే. కానీ హత్యకు గురైన సుభద్రను మామూలుగా దహన సంస్కారాలు చేసిన కుటుంబ సభ్యులునెల రోజుల తరువాత పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన కుమార్తె మృతిపై అనుమానం ఉందనడంతో ఆ కోణంలో పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. ఆమె మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. కానీ పోస్టుమార్టంలో తప్పుడు నివేదికలు ఇచ్చారని తేటతెల్లం కావడంతో పోలీసులు మరోసారి రీ పోస్టుమార్టంకు సిద్ధమయ్యారు. నేడు సదాశివపేట గ్రామంలో రీ పోస్టుమార్టం చేస్తున్నారని, ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇందుకు గాను ప్రత్యేక వైద్యబృందాన్ని సీపీ రంగనాథ్ ఆధ్వర్యంలో పంపినస్తున్నట్లు తెలిసింది.

## మానుకోటపై పట్టుబిగించిన బలరాం

ప్రభాతవార్తప్రతినిధి మహబూబాబాద్

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మానుకోట నియోజకవర్గంలో 5మండలాలు ఒక అర్బన్ ఉండగా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ ఈ ఆరు మండలాలకు కొత్తగా మండల అధ్యక్షులను నియమిస్తూ బుధవారం ప్రకటించాడు. అయితే ఈ నియామకంలో కేంద్ర మాజీమంత్రి బలరాంనాయక్ తన మార్క్‌ను స్పష్టంగా చూపించాడు. అయితే ఇప్పటివరకు మండలాల అధ్యక్షుల విషయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లాఅధ్యక్షుడు భరత్ చందర్‌రెడ్డి ఎవ్వరి పేరు చూసిస్తే వారినే నియమించింది అదిష్టానం.ఈసారి కూడా తాను చెప్పిన వారే మండలాల అధ్యక్షులుగా కొనసాగుతారని బావించినప్పటికి అదిష్టానం భరత్‌చందర్‌రెడ్డికి ఊహించని షాక్ఇచ్చింది. భరత్‌చందర్ రెడ్డి ఏది చెబితే అదే నిర్ణయం అందుకు ఉదహరణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం భరత్‌చందర్‌రెడ్డి గడిలో కాకుండా వేరేచోట ఏర్పాటు చెయ్యాలని అనేకమంది కాంగ్రెస్ కార్యకర్తలు పై నాయకత్వంముందు మొరపెట్టుకున్నా కనీసం పట్టించుకోలేదు. దీంతో అనేకమంది నేతలు గడిలో ఉన్న కాంగ్రెస్ కార్యాలయంవైపుగా పోవటమే బంధు చేశారు .ఎప్పుడైనా పై నాయకత్వం వచ్చిన సందర్భంలో మాత్రమే జిల్లా అధ్యక్షుడి ఇంటికి పోయ్యేవారు. మానుకోటపై గట్టిపట్టుఉన్న భరత్ చందర్‌రెడ్డి అదిపత్యంకు బలరాంనాయక్ అడ్డుకట్టవెయ్యగలిగాడు అనే బావన కార్యకర్తల్లో వ్యక్తమవుతుంది.మానుకోట నియోజకవర్గంలోని ఆరుమండలాలు ఉండగా అన్నిచోట్ల బలరాం చెప్పిన వాళ్లనే నియమించారు అంటే ఈ నియోజకవర్గంపై తన అదిపత్యంను నిరూపించుకున్నాడు.జిల్లా అధ్యక్షుడు చెప్పివారినే నియమిస్తారు అనుకుంటే పూర్తిగా తారుమారైంది.మండల అధ్యక్షుల నియామకాల కోసం బలరాంనాయక్ భరత్‌చందర్ రెడ్డి తీవ్రంగా పోటి పడినా చివరికి బలరాంనాయక్‌వైపుగానే మొగ్గుచూపింది అదిష్టానం అందుకు ఈ ఎంపికలే నిదర్శనం.అయితే అదివాసీ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు బెల్లయ్యనాయక్ మాత్రం ఎలాంటి జోక్యం చేసుకోలేదని నాయకత్వం ఎవ్వరిని నియమించినా ఇబ్బంది లేదనే బావనలోనే జోక్యం చేసుకోలేదని తెలుస్తుంది. భరత్ చందర్‌రెడ్డి ప్రధానంగా మురళీనాయక్‌ను ఈనియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటి చెయ్యించడం కోసం అదిష్టానం వద్ద తనశక్తినంతా కూడగట్టి పోరాడుతున్న సమయంలోనే అధ్యక్షుల నియామకంలో పెద్ద షాక్ అయ్యిందనే చెప్పు కోవాలి.ఇదే సమయంలో మరోవాదన కూడా ముందుకు వస్తుంది ఈసారి సీట్ల ఎంపిక అనేది అషామాషి కాదని సర్వేల ఆదారంగానే ఎంపిక జరుతుందని అలానే జరిగితే బలరాం నాయక్ ,బెల్లయ్యనాయక్ మురళీ నాయక్‌లలో ఎవ్వరికి దక్కనుందో గాని మండల అధ్యక్షుల విషయంలో మాత్రం బలరాంనాయక్ తనదైన ముద్రను వేశాడు.

# తాగుబోతుల బాతాఖానీ అడ్డా

-బస్‌స్టేషన్ చౌరస్తా గడ్డ!

-ఇక్కడ పెట్రోలింగ్ ఉండదు!

పరకాల– ప్రభాతవార్త

అది పరకాల బస్‌స్టేషన్ చౌరస్తా సెంటర్. తాగుబోతులకు అర్ధరాత్రి దాక బాతాఖానీ అడ్డ! ఇక్కడ చాలా మంది చౌరస్తా సెంటర్‌ను తమ డెన్‌గా మార్చుకున్నారు. ఆ సెంటర్‌లోని దుకాణాల ముందే మద్యం సేవిస్తుంటారు. దరిమిలా ఆ గ్యాంగ్ మధ్య ఏడ తెరిపిలేని వాగ్వావాదం ఫుల్ స్టాపన లేకుండా ఏకదాటిగా నడిరాత్రి వాగడం వారి రివాజు. అయితే ఆచౌరస్తా సెంటర్‌లోని సిఎస్ఐ రోడ్డులోని దుకాణాల్లో కొందరు కుటుంబాలతో నివసిస్తున్నారు. ఆ తాగుబోతుల వాగుడు దాటికి బయటికి రాలేక మరోవైపు నిద్ర రాకుండా ఉండే దుర్బర పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి పది గంటలకే షాపులు మూసివేయాలని పోలీసులు హుకుం జారీ చేయడంతో రాత్రి 10గంటలకే షాపులన్నీ మూతపడతాయి. రాత్రి 11గంటల నుంచి తాగుబోతుల బాతాఖానీ దందా మొదలవుతుంది. దీంతో ఆయా ప్రాంత నివాసులకు నిద్రాభంగం దాపరిస్తోంది. అర్ధరాత్రి అవుతున్నా వారి వాగుడు ముగియదు. తెల్లారి లేచి ఊడ్చే వారికి పగిలిన మద్యం సీసలు గాజు పెంకులు. మద్యం ఖాళీ బాటిళ్లు దర్శనం ఇస్తున్నాయని, అంతలోనే పారిశుద్ధ్య సిబ్బంది వాటిని తొలగించడం జరుగుతుంది.

పెట్రోలింగ్ ఊసే ఉండదు!

అర్ధరాత్రి తాగుబోతుల దందా పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో కొనసాగుతోంది. అయినా పోలీస్ పెట్రోలింగ్ మచ్చు కైనా కానరాదని ఆ ప్రాంత వాసులు చెబుతున్నారు. సీసీ కెమెరాల పైనే భారం వేసి పోలీసులకు చౌరస్తా ప్రాంతంలో జరిగే తంతు కనిపించదా అని పలువురు స్థానికులు ప్రశ్నిస్తున్నారు. చౌరస్తా సెంటర్ ప్రాంతంలో అనేక రకాల అసాంఘీక కార్యకలాలపాలు జరుగుతున్నా పోలీసులు సీసీ కెమెరాలు ఆ దృశ్యాలను చిత్రీకరించవా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. బస్‌స్టేషన్ చౌరస్తా సెంటర్ అనేక అసాంఘీక కార్యకలాపాలకు కేరాఫ్‌గా నిలుస్తున్న ఆ ప్రాంతంపై నిఘా లేకపోవడం గమనార్హం.

# వ్యవసాయ కార్మిక సంఘం ఎన్నిక

**ఎల్కతుర్తి జూలై 5 ప్రభాతవార్త:**
మండలంలోని సుందరయ్య నగర్ కాలనీ, సెంటర్లో సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం సమన్వయ కమిటీ వెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి పుల్ల అశోక్ అధ్యక్షతన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు, గుమ్మడి రాజుల రాములు, రాష్ట్ర కమిటీ సభ్యురాలు, అంబాల స్వరూప ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ కన్వీనర్ గా లోకిని స్వరూప ఎన్నిక కాగా అధ్యక్షుడిగా శనిగరపు రాజయ్య ఉపాధ్యక్షుడిగా వీణవంక రమేష్ చారిని, ఎన్నుకోవడం జరిగింది వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులుగా అంబాల మమత, ముద్ర కోళ్ల యాదగిరి, జంగం సరోజ, దుంపేటి అరుణ, గోల్లే రాదా, ముద్రకోల




వెంకటేష్ సిఐటియు సభ్యులుగావీణవంక రమేష్ చారి, కోటారి ప్రభు కిరణ్, సుబ్రహ్మణ్యం, ఎండి కాజా, లోకిని తిరుపతి, రైతు సంఘం సభ్యులుగా వేణు స్వామి షణ్ముకం రాజ్ కుమార్, సుమలత, చొప్పదండి సుమలత, వంగ లలిత లను ఎన్నుకోవడం జరిగింది.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**భీమదేవరపల్లి జూలై 5 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని మంగళపల్లి గ్రామంలో అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి వంగర ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం



కదిరే సదానందం (45) మంగళపల్లి గ్రామానికి చెందిన రైతు వ్యవసాయం కోసం అప్పులు చేసి మద్యం తాగుడుకు బానిసై అప్పులను తీర్చలేక మానసిక వేదన గురై నిత్యవసర సరుకుల కు ఇంటి వద్ద నుండి ముల్కనూరుకు బయలుదేరి తన వ్యవసాయ బావి వద్దకు పోయి క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించగా కుటుంబ సభ్యులు విషయం తెలిసిన వెంటనే మంగళవారం రోజున వరంగల్ ఎంజీఎంకు చికత్స కోసం తరలించగా అనంతరం మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా బుధవారం తెల్లవారుజామున మృతి చెందడం జరిగిందని తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

## మండల స్థాయిలో స్పోర్ట్స్ స్కూల్ కుఎంపిక



**భీమదేవరపల్లి జూలై 5 ప్రభాతవార్త:**
భీమదేవరపల్లి మండల కేంద్రంలో మండల స్థాయిలో స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థుల ఎంపిక నిర్వహించారు. బుధవారం రోజున భీమదేవరపల్లి క్రీడా మైదానంలో ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ ఎంపిక పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో నాలుగు ఐదు తరగతి లకు చెందిన ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాల 30 మంది విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని వ్యాయామ ఉపాధ్యాయులు పి.సునీల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న వ్యాయామ ఉపాధ్యాయుడు చంటి తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## కాల్వ నిర్మాణ పనులపై అధికారులతో చర్చించిన సర్పంచ్

**పర్వతగిరి, జులై 5, ప్రభాతవార్త**
పర్వతగిరి మండల కేంద్రంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, వర్దన్నపేట శాసన సభ్యులు ఆరూరి రమేష్ ఆదేశాల మేరకు పోటకమ్మ చెరువు నుండి అంబేద్కర్ సెంటర్ వరకు సీసీ డబుల్ రోడ్డు నిర్మాణంలో భాగంగా మిషన్ భగీరథ పైప్‌లైన్ వర్షపు నీరు వెళ్లడానికి మోరిల నిర్మాణం గురించి ఆర్‌డబ్ల్యూడీఈ జీవన్, ఏఈ వెంకటేష్‌కి సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మాడుగులు రాజు, కార్యదర్శి రఘు తదితరులు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డులు అందుకున్న దళిత నాయకులు



**భీమదేవరపల్లి జూలై 5 ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ సంక్షేమ శాఖ దళిత రత్న అవార్డులను దళిత నాయకులు పొందారు. బుధవారం మండల పరిధిలో సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న దళిత నాయకులకు దళిత రత్న అవార్డులను ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ ప్రకటించారు. భీమదేవరపల్లి మండల దళిత నాయకులైన పసునూరి కర్ణాకర్ సాతూరి ఆంజనేయులు, లింగ మొగిలి దళిత ఆత్న అవార్డులను పొందగా వీరిని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ బాబు తమ నివాసంలో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సముజంలో అనేక సేవా సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని రాబోయే తరాలకు సేవా దృక్పథాన్ని పంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డి మండల కోఈఆప్షన్ గూడెల్లి రాజిరెడ్డి సంఘ సంపత్ తాళ్లపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**పర్వతగిరి, జులై 5, ప్రభాతవార్త**
బిఆర్ఎస్ పార్టీ అందిస్తున్న ప్రజా సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. సీఎం కేసిఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో వర్దన్నపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పర్వతగిరి మండల ప్రజతిప్రతినిధులు, అన్ని శాఖల అధికారులతో ఎమ్మెల్యే అరూరి రమేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులు, అన్నారు. ప్రభుత్వం అందించే నిధులతో గ్రామాలను అభివృద్ధికి ప్రతీకలుగా తీర్చిదిద్దుతామాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వార్త

## స్పోర్ట్స్ స్కూల్స్‌లో ప్రవేశాలకు పరీక్షలు

**పర్వతగిరి, జులై 5, ప్రభాతవార్త**
హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ క్రీడా పాఠశాలల్లో ప్రవేశాల కోసం బాబాలికలకు జులై 5న మండల స్థాయిలో ఎంపిక పరీక్షలు నిర్వహించనున్నట్లు ఉదయం 9.30 గంటలకు ఆర్‌డీఎఫ్ కల్లెడ ఉన్న పాఠశాలలో నిర్వహించే ఎంపిక పరీక్షలకు ప్రస్తుతం నాల్గవ తరగతి చదువుతున్న విద్యార్థులు 10 పాస్‌పోర్టు సైజ్‌ఫోటోలు, ఆధార్‌కార్డు, స్టడీ సర్టిఫికేట్, పుట్టిన తేది, ధృవీకరణ పత్రాలు, కులం సర్టిఫికేట్‌తో సకాలంలో హాజరుకవాలన్నారు. కావున ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులపై సూచనలు తప్పక పాటించాలన్నారు.

## ఈటల నేతృత్వంలో కాషాయ జెండా ఎగురవేస్తాం!

**మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి**



**పరకాల, జులై 5, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్రంలో ఈటల రాజేందర్ నేతృత్వంలో కాషాయ జెండా ఎగరవేస్తామని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. బుదవారం తెలంగాణ ఎన్నికల కమిటీ చైర్మన్‌గా రాజేందర్ నియమితులైన సందర్భంగా హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో పరకాల బిజెపి నాయకులు కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ తెలంగాణలో బిజెపిని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్రంలో జరుగుతున్న నియంతృత్వ పాలనను గద్దదింపాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని దొర పాలనకు అంతమొందించాలన్నారు. ఈ నెల 8న ప్రధాని నరేంద్రమోడీ వరంగల్ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈటలను కలిసిన వారిలో మున్సిపల్ 21వ వార్డు కౌన్సిలర్, బిజెపి జిల్లాప్రధాన కార్యదర్శి ఆర్‌పి జయంత్‌లాల్, బిజెపి సీనియర్ నాయకులు దుబాసి వెంకటస్వామి, యువ నాయకులు మంద రామేశ్వర్, కోడెపాక సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ జాతిని విముక్తి చేయడమే ఎమ్మార్పీఎస్ ఆశయం

**పర్వతగిరి, జులై 5, ప్రభాతవార్త**
సామాజిక ఆర్థిక రాజకీయ ప్రతి సాధించి మాదిగ జాతిని విముక్తి చేయడమే ఎమ్మార్పీఎస్ ఆశయమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎమార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ మహాసభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఇట్టి ఆవిష్కరణఖు ఎంఎస్‌పీ జిల్లా ఇంచార్జి బిర్రు మహేందర్‌మాది, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్‌మాదిగలతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ భారతదేశంలో డా.బిఆర్. అంబేద్కర్ నడిపిన ఉద్యమం తరువాత అతిపెద్ద సామాజిక ఉద్యమం మందకృష్ణమాదిగ నడుతుపుతున్న దండోరా ఉద్యమం మాత్రమే అని అన్నారు. రాజ్యాంగ ఫలాలు జనాభా ప్రతిపాదికన అన్ని కులాలకు లభించి సామాజిక న్యాయం అమలు చేయాలని పోరాడుతున్నదని, పాలకుల వైఫల్యాలను, ప్రతిపక్షాలు విస్మరించిన అంశాలను ప్రధాన అస్త్రంగా చేసుకొని ప్రజల పక్షాన నిలబడి నిరంతరం ఉద్యమిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మయ్య, గోలి సుధాకర్, జెరిపోతుల సుధాకర్ తాళ్ల రమేష్, బొట్ల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# సమ్మె నోటీసు అందచేసిన జీపీ సిబ్బంది

**స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 5 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు మండలంలోని అన్ని గ్రామాల గ్రామపంచాయతీ సిబ్బంది నిరవధిక సమ్మె చేపడుతామని బుధవారం స్థానిక ఎంపీవో సుధీర్ కుమార్‌కు సమ్మెనోటీసు అందచేశారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ ఇన్ని రోజులుగా చాలీచాలని వేతనాలతో కుటుంబ భారాన్ని మోస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని వేతనాలు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలన్నారు. పీఆర్‌సీలో నిర్ణయించిన మినిమం బేసిక్ స్కేల్ రూ.19వేలు చెల్లించాలని, జీవో నెంబర్ 60ప్రకారం స్వీపర్లకు రూ.15,600, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్, డ్రైవర్లు, కారోబార్లకు బిల్ కలెక్టర్లకు రూ.19, 500 వేతనాలు ఇవ్వాలని కోరారు. కారోబార్లకు బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. విధినిర్వహణలో ప్రమాదవశాత్తు మృతిచెందిన సిబ్బంది కుటుంబానికి రూ.10లక్షలు నష్టపరిహారం చెల్లించాలని, ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. కార్మికులపై వేధింపులు అక్రమ తొలగింపులు ఆపివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కారోబార్లు కొడకండ్ల శ్రీనివాస్, కందాలోజు రాజు, చిక్కుడు నాగరాజు, చిరంజీవి, రవి, బాలనర్సు, రామచందర్, జగన్నాధం, జీపీ సిబ్బంది లాజర్, బోసురాజు, వినయ్, స్వామి పాల్గొన్నారు.



## టీఏపీఆర్‌పీఏ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి



**స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 5 ప్రభాతవార్త :** తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డివిజన్‌కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి డిమాండ్లతోకూడిన వినతిపత్రం అందచేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతినెల 1వ తేదీన తమ పెన్షన్ చెల్లించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న డీఆర్‌లను విడుదల చేయాలని ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. 2018వేతన స్కేళ్ల గడువు జూన్ 30తో ముగియనున్నందున 2023వేతన సవరణ కమిషన్‌ను నియమించాలని తెలిపారు. పెన్షనర్లకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక పారితోషికం ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ ఘన్‌పూర్ అధ్యక్షుడు ఎండి.దస్తగిరి, కార్యదర్శి కోతి భిక్షపతి, గౌరవ అధ్యక్షులు వి.గోపాల్‌రెడ్డి, కోశాధికారి ఎం.రాంరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శరాబు వీరన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్య, ఎన్.వైకుంఠం, వెంకటయ్య, దుబ్బాక యాదగిరి, చంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి సాల్మన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆవోపా ఆధ్వర్యంలో వధూవరుల పరిచయవేదిక కరపత్రం ఆవిష్కరణ

**జనగామ, జూలై 5 ప్రభాతవార్త :** స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ధర్మశాలలో ఆవోపా జనగామ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్‌కుమార్ అధ్యక్షతన వధూవరుల పరిచయవేదిక కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్ హాజరై మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన హైదరాబాద్‌లోని నాగోలులోని శుభం గార్డెన్‌లో అట్టహాసంగా దాదాపుగా ఒకవెయ్యిమందితో వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమం చేపట్టబోతున్నామని, దానికి సంబంధించి బుధవారం జనగామ జిల్లాకు రావడం జరిగిందన్నారు. దాదాపుగా



జనగామ జిల్లానుంచి 200అప్లికేషన్లు రావాలని ప్రతీ ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని ఎవరైనా బీదవారు ఉంటే ఉచితంగా వారికి ఎన్‌రోల్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, కన్వీనర్, ఆలయ చైర్మన్ చాంబర్ పజ్జూరిగోవయ్య, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పోకల లింగయ్య, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు మహంకాళి హరిశ్చంద్రగుప్తా, ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బిజ్జాల నవీన్, ఆర్యవైశ్య సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు అరుగుల శ్రీనివాస్, వాసవిక్లబ్ అధ్యక్షుడు గట్టు వెంకటేశ్వర్లు, మంచెన హరీష్, జైనరమేష్, సంపత్, గందె వేణు, సురేష్, ఉపేందర్, శ్రీనివాస్, నాగేశ్వరరావు, భాస్కర్, మల్లికార్జున్, శివుడు, ప్రసాద్, రాధాకృష్ణ, శ్రీనివాస్, హరిబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపిక త్వరితగతిన పూర్తిచేయాలి

### - ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

**స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 5 ప్రభాతవార్త :** స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, ఆర్డీవో కృష్ణవేణి ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూర్, జఫర్‌గడ్, రఘునాథపల్లి, లింగాలఘణపురం, ధర్మసాగర్, వేలేరు మండలాల తహసీల్దార్లతో అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గృహలక్ష్మీ పథకం, రెండుపడకల గదుల కొరకు ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దార్లకు సూచించారు. అదేవిధంగా లబ్ధిదారుల ఎంపిక విషయంలో గ్రామసభలు నిర్వహించి ఎంపిక పూర్తి చేయాలని లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని తగు సూచనలు చేశారు. సమావేశంలో తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, దేవాసింగ్, వినయ్‌లత, స్వప్న, రజని, డీటీ రాజు, డీటీ గంగామణి, ఆర్ఐ అర్జున్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎక్స్‌లెన్స్ అవార్డులు అందుకున్న దివ్యాంగులు



**పాలకుర్తి, జూలై 5 ప్రభాతవార్త :** రాష్ట్ర వికలాంగుల సమితి ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో జనగామ జిల్లాలోని దివ్యాంగులకు ఎక్స్‌లెన్స్ అవార్డ్స్ అందుకున్నారు. ఈ అవార్డులను టీఆర్‌వీఏస్ జనగామ జిల్లా అధ్యక్షుడు రావుల సత్యనారాయణ, పాలకుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య, నియోజకవర్గ అధ్యక్షుడు శీల అంజయ్య, నియోజకవర్గ నాయకుడు రెడ్యానాయక్, టీఆర్‌వీఏస్ ఫౌండర్ మహ్మద్ మున్నా, రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నయీమ్, రాష్ట్ర వికలాంగుల చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, రమేష్, నరేష్, కిషన్, నరేష్, కవిత, రజిత, స్వరూప, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవాలయంలో శాకంబరీదేవి ఉత్సవాలు



**జనగామ టౌన్, జూలై 5 ప్రభాతవార్త :** జనగామ పట్టణంలోని గుండ్లగడ్డలో శ్రీభక్తాంజనేయ స్వామి సహిత శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులు మిరియాల రాజేష్ భార్గవ పురోహితులు ఆధ్వర్యంలో బుధవారం శాకంబరి దేవి ఉత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు తెలియచేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో మహిళలు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారి అలంకరణ అనంతరం కుంకుమార్చనలు, అభిషేకాలు నిర్వహించినట్లు తెలిపారు.

## ట్రిపుల్ ఐటీకి ఎంపికైన కూనూరు విద్యార్థి



**జఫర్‌గడ్, జూలై 5 ప్రభాతవార్త :** మండలంలోని జడ్పీ పాఠశాలకు చెందిన కూనూరు విద్యార్థి కస్తరి యోగి ట్రిపుల్ ఐటీ బాసర మొదటి విడత జాబితాలో సీటు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వేజ్ తెలిపారు. పదవ తరగతి వార్షిక పరీక్షల్లో 9.8జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచిన యోగి బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించడంపట్ల ఎస్ఎంసీ చైర్‌పర్సన్ ఎల్లాచారి, సర్పంచ్‌కుమార్, ఎంపీటీసీ సంధ్య, దాత రాజిరెడ్డి హర్షం వ్యక్తంచేశారు. గత పదిసంవత్సరాల నుంచి కూనూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు వరుసగా ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించడంపట్ల పలువురు సంతోషం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా విద్యార్థి యోగి ని ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రమేష్‌బాబు, చంద్రమోహన్, రవి, గిరిజ, స్వరూప, రాణి, అనిల్‌కుమార్, వేణుగోపాల్, విజయశ్రీ సిరాజ్, కరుణశ్రీ, శంకర్, ఉమా,శ్రీనివాస్, యాదగిరి అభినందించారు.

## ఎమ్మెల్సీ శ్రీహరి జన్మదినవేడుకలు విజయవంతం చేయాలి



**చిల్పూర్, జూలై 5 ప్రభాతవార్త :**
ఈనెల 8న జరిగే ఎమ్మెల్సీ కడియం శ్రీహరి జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మామిడాల లింగారెడ్డి తెలిపారు. చిల్పూర్ మండలకేంద్రంలో బుధవారం లింగారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో పదిగంటలకు వేడుకలు ముగించుకుని 11.30గంటల వరకు మండలంలోని శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో ప్రత్యేకపూజలు చేసి అనంతరం భారీ ర్యాలీ, కోలాటాలతో అన్ని గ్రామాల నుంచి తరలి వరలక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో కేక్ కటింగ్, అన్నదానం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రాజ్‌కుమార్, రూప్లనాయక్, భూక్యతులసి, లోడం రజిత రవీందర్, ఏదునూరి రవీందరన, ఎంపీటీసీ మారుపెల్లి లలితదేవి శ్యాం, కార్యకర్తలు, పార్టీనాయకులు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్‌ఐటీకి ఎంపికైన పాలకుర్తి విద్యార్థిని

**పాలకుర్తి, జూలై 5 ప్రభాతవార్త :**



పాలకుర్తి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని రచ్చ ఆకాంక్ష బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఆకాంక్ష ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలు రాసి 9.8జీపీఏ సాధించారని తెలిపారు. ఆకాంక్షను సర్పంచ్ వి.యాకాంతరావు, ఎస్ఎంసీ చైర్మన్ జీడి సమ్మయ్య, మహాత్మా హెల్పింగ్ హ్యాండ్ వ్యవస్థాపకులు గంట రవీందర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ప్రేమపెళ్లిని ఓర్వలేక నాలుగు ఇండ్లను ద్వంసం చేసిన సర్పంచ్

**నర్సంపేట, జులై 5, ప్రభాతవార్త**
తనకు ఇష్టం లేకుండా తన కూతురు ప్రేమ పెళ్లి చేసుకుందనే కోపంతో మండలంలోని ఇటుకాలపల్లి సర్పంచ్ నాలుగు ఇండ్లకు నిప్పు పెట్టిన సంఘటన బుధవారం నెలకొంది. వివరాల్లోకి వెళితే సర్పంచ్ రవీందర్ కూతురు అదే గ్రామానికి చెందిన జలిగం రంజిత్ అనే యువకుడిని ప్రేమించి పెళ్లి చేసుకుంది. దీంతో కోపోద్రిక్తుడైన సర్పంచ్ తన అనుచరులతో రంజిత్‌కు సహకరించిన మరో ముగ్గురి ఇండ్లను సైతం ద్వంసం చేసి కాల్చివేశాడు. విషయం తెలుసుకున్న నర్సంపేట సిఐ పులి రమేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది గ్రామానికి పోయి విచారణ చేశారు. ఇండ్లను తగలబెట్టిన సర్పంచ్‌తో పాటు మరో పది మందిపై సర్పంచ్‌తో సహా తన అనుచరులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



## శుభ్రతపై శ్రద్ధ ఏది ...?

**-దుర్వాసనతో కంపుకొడుతున్న కలెక్టరేట్ పబ్లిక్ టాయిలెట్స్**



**ములుగు క్రైం, ప్రభాతవార్త :**
జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో నిత్యం వందల మంది ఏదో పని మీద వస్తూ పని చేసుకుని వెళ్తూ ఉంటారు. అలాంటి కలెక్టరేట్‌లో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ అధ్వానంగా ఉండడం చాలా దారుణమని దుర్వాసనతో ముక్కులు పగిలిపోతున్నాయి. కలెక్టరేట్‌లో ఉన్న టాయిలెట్స్ దుర్వాసనతో చాలా దారుణమైన స్థితిలో ఉన్నాయని, కనీసం ఫినాయిల్ పోసే గతి కూడా లేదని అక్కడికి వచ్చిన ప్రజలు వాపోతున్నారు. టాయిలెట్స్‌కు వేసిన పైపులు పగలడం వలన దుర్వాసన భరించ లేకుండా ఉందని ప్రజలు తెలిపారు. జిల్లా అదికారులు స్పందించాలని కోరారు.

## మండలంలోని పలు గ్రామాలో శ్రీరామకృష్ణ సేవ ట్రస్ట్ ఆర్థిక సహాయం



**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**
మండలంలోని పలు గ్రామాలలో అనారోగ్య బాధితులకు దశ దిన కర్మలకు బుధవారం శ్రీరామకృష్ణ సేవ ట్రస్ట్ వారు ఆర్థిక సహాయలు అందజేశారు. మంగపేట మండలం బోర్ నర్సాపురం గ్రామం ఎస్టీ కాలనీలో నిరు పేద కుటుంబంకు చెందిన రేగా సాగరిక అనారోగనంయతో బాధపడుతున్న విషయంను అక్కడి వారు ట్రస్ట్ అధినేతకు సమాచారం అందించడంతో వెంటనే స్పందించి శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్, ట్రస్ట్ సభ్యులు వారి కుటుంబంను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయంగా నగదు అందజేశారు. అదేవిధంగా మంగపేట మండలం ప్రొదుమూర్ గ్రామంకు చెందిన నిరుపేద మహిళా లంంజపెల్లి నాగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అలాగే కోమటిపల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన తండా సాంబయ్య దశ దిన కర్మకు హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఇరువురికి దశ దిన కర్మలకు శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ ట్రస్ట్ సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాడిశ నవీన్, ఆదినారాయణ, గుమ్మల వీరస్వామి, ఇందారపు రమేష్, మానుపల్లి వేణు, పిఎసిఎస్ డైరెక్టర్ నర్రా శ్రీధర్, కట్కోజు ప్రశాంత్, పల్లపు హరీష్, బోడ రాము, గొల్లపల్లి శ్రీను, గోడిశాల నాగరాజు, లోడే కృష్ణ, గొల్లపల్లి సంపత్, గాడిపల్లి రవి, పిల్లల మర్రి వేణు, మార్పుల వెంకటరెడ్డి, సత్తర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మొరం తవ్వకాన్ని ఆపండి

**-ఆర్డీవోకు బిజెపి నేతల వినతి**

**పరకాల, జులై 5, ప్రభాతవార్త**
పరకాల దామెర చెరువు అక్రమ మట్టి(మొరం) తవ్వకాలను ఆపాలని బిజెపి నాయకులు బుదవారం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ దామెర చెరువులోని మట్టిని రైతులకు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు వ్యక్తులకు ఆ మట్టిని అమ్ముకోవద్దని వందలాది ట్రాక్టర్లతో మట్టిని తరళించడం నిలిపివేయాలన్నారు. బిఆర్ఎస్ నాయకులు అక్రమంగా మట్టి దందా చేస్తున్నారని, అమ్ముకున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి, కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, ఉపాధ్యక్షులు సంఘ పురుషోత్తం, బిజెపి నాయకులు మంతెన సంతోష్, బండారి కృష్ణ, గూడెల్లి దశరథం తదితరులు పాల్గొన్నారు.

## గట్టు మల్లేశ్ కాంగ్రెస్‌పార్టీ నుండి సస్పెండ్

**బచ్చన్నపేట, జూలై 5 ప్రభాతవార్త :**
ఇటీవల కిడ్నాపై హత్యకు గురైన రిటైర్డు ఎంపీడీవో రామకృష్ణయ్య హత్యలో రిమాండ్ అయినటువంటి గట్టు మల్లేశ్‌ను కాంగ్రెస్‌పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు వంచ వెంకట్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికార బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు ఎంతోమంది అనుమానితులు పేర్లు ఆరోపించినాకూడా వారందరిని వదిలేసి కక్షపూరితంగా కాంగ్రెస్ నాయకులను ఇరికించడం అనుమానానికి తావిస్తుందన్నారు. ఇప్పటికైనా అలాంటి చర్యలు మానుకోవాలని అలాగే రామకృష్ణయ్య కుమారుడు ఆరోపణ చేస్తున్న వారందరి మీద దర్యాప్తు వేగవంతం చేసి దోషులను కఠినంగా శిక్షించాలని మండలకాంగ్రెస్‌పార్టీ పక్షాన కోరుతున్నామని తెలిపారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది



**దుగ్గొండి, జులై 5, ప్రభాతవార్త**
క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుందని మండల విద్యాశాఖాధికారి చదువుల సత్యనారాయణ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో గురువారం స్పోర్ట్స్ పాఠశాల అడ్మిషన్ కొరకు మండల స్థాయి విద్యార్థుల ఎంపిక పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ వారి ఆదేశాం మేరకు ఆటల పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఈ నెల 11న వరంగల్ ఓసిటి స్టేడియంలో జిల్లా స్థాయిలో ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్‌వో వెంకటేశ్వర్లు, పీఈటీలు ఐలయ్య, లావణ్య, స్వప్న, నరేష్, సతీష్, ఉపాధ్యాయులు వీరస్వామి, రమాదేవి, సిఆర్‌పిలు శోభన్, భాస్కర్, అరుణ, సరిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

**దుగ్గొండి, జులై 5, ప్రభాతవార్త**
ఎంఆర్‌పిఎస్ హక్కుల సాధన కోసం చేయి చేయి కలిగి నిరంతరం ఉద్యమించాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ కట్ల రాజశేఖర్‌మాదిగ అన్నారు. మండల కేంద్రంలో బుదవారం ఎంఆర్‌పిఎస్ కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నెలకొన్ని ఉన్న సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలను నిర్మూళించి సామాజిక సమానత్వం సాధించడమే ఆశయంగా ఎంఆర్‌పిఎస్ ఉద్యమం అన్నారు. ఎస్సీ వర్గీకరణను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తులకు ప్రమోషన్లు, గుండె జబ్బులు ఉన్న చిన్నారులకు ఉచిత ఆపరేషన్‌లు కల్పించాలన్నారు. ఈ నెల 7న వరంగల్‌లో ఎంఆర్‌పిఎస్ 29న ఆవిర్భావ మహాసభ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు బుర్రి సతీష్, కార్తిక్, కర్ణాకర్, చైతన్య, కొలగాని రవి, దీపక్, గణేష్, రాజేష్, రమేష్, రాజయ్య, పోషయ్య తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# పారదర్శకంగా పోడు పట్టాల పంపిణీ

భూపాలపల్లి, జూలై05, ప్రభాతవార్త



అర్హులైన గిరిజనులకు పారదర్శకంగా పోడు పట్టాలను పంపిణీ చేస్తున్నామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. బుధవారం స్థానిక ఇల్లందు క్లబ్ హౌజ్‌లో భూపాలపల్లి నియోజక వర్గ గిరిజనులకు పోడు పట్టాలను ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2006 సంవత్సరంలో అటవీ సంరక్షణ చట్టం తీసుకువచ్చిన తర్వాత భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా గతంలో 1100 మందికి ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పంపిణీ చేస్తే నేడు 3200 మందికి పట్టాలు అందిస్తున్నామన్నారు. సీఎం కేసిఆర్ గిరిజనులకు పోడు పట్టాలను పంపిణీ చేయటంతో పాటు రైతుబంధు అమలు చేస్తున్నట్లు ప్రకటించటం జరిగిందని, ప్రతి ఒక్కరికి ఈ పథకం అమలు జరుగుతుందని వెల్లడించారు. గిరిజనులకు గిరిజన వికాసం కింద సాగునీటి సౌకర్యం కల్పించటం జరుగుతుందని అన్నారు. పోడు పట్టాలు అందుకున్న గిరిజనులకు ఆయిల్ ఫామ్ సాగు చేస్తే ప్రోత్సాహకాలు అందిస్తామని, పూర్తి సబ్సిడిపై డ్రిప్ ఏర్పాటు చేస్తామన్నారు. భూపాలపల్లి నియోజక వర్గంలోని భూపాలపల్లి, చిట్యాల, రేగొండ, గణపురం మండలాల్లో 47 ఆవాసాలకు చెందిన 817 మంది గిరిజనులకు 1693.83 ఎకరాల పోడు భూములకు పట్టాలు పంపిణీ చేస్తున్నామని ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి వెల్లడించారు. పట్టణంలోని ప్రగతి భవన్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో 9వ విడత హరితహారం కార్యక్రమంపనై సమీక్ష నిర్వహించారు. నూతనంగా మంజూరు చేసిన బీసీ రెసిడెన్షియల్ హాస్టల్ ఏర్పాటు కోసం డిగ్రీ కాలేజిని సందర్శించారు. అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, ఐటిడిఏ పివో అంకిత్, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, జడ్పీ సీఈఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మోదీ బహిరంగసభను విజయవంతం చేయాలి

భూపాలపల్లి, జూలై05, ప్రభాతవార్త



ప్రధానమంత్రి నరేంద్రమోడి బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు చందుపట్ల సత్యపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కన్నం యుగదీశ్వర్ కోరారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 8న హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజిలో జరిగే బీజేపీ బహిరంగ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోడి హాజరు కావటం జరుగుతుందని అన్నారు. పర్యటన సందర్భంగా కాజీపేటలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనటం జరుగుతుందని, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రధానమంత్రి పాల్గొనటం ఈ ప్రాంత ప్రజలకు అదృష్టమని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలకాలని, బహిరంగ సభకు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు. ఈ సమావేశంలో పట్టణ, మండల అధ్యక్షులు సామల మధుసూదన్‌రెడ్డి, ఇచ్చంతల విష్ణు, నాయకులు బట్టు రవి, దొంగల రాజేందర్, తుమ్మేటి రాంరెడ్డి, జోగుల కుమార్, కరివేద మనోహర్‌రెడ్డి, పడకంటి పురుషోత్తం, కోరే సుధాకర్, దొంగల కుమార్, మండల రఘునాథ్‌రెడ్డి, మాచనవేణి రవీందర్, నాంపల్లి కుమార్, సత్తిరెడ్డి, కోమురయ్య, విజేందర్, రఘురాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాలి

భూపాలపల్లిరూరల్, జూలై05, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రవేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరేళ్ల జోసెఫ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించిన అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలోని కార్పోరేట్, ప్రవేట్ విద్యా సంస్థల్లో విద్యను వ్యాపారం చేస్తూ విచ్చలవిడిగా లక్షల రూపాయలను తల్లిదండ్రుల నుండి దోచుకుంటున్నారని ఆరోపించారు. పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫాం, టై బెల్టు అమ్ముతున్నప్పటికి విద్యాశాఖ అధికారులు పట్టించుకోవటం లేదని అన్నారు. అనుమతులు లేని పాఠశాలలను సీజ్ చేయాలని, అనుభవజ్ఞులు కలిగిన ఉపాధ్యాయులను నియమించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు మహ్మద్ జుబేర్, రమేష్‌చారి, ఆముదాల వైష్ణవి, సుష్మిత, శ్యాం పాల్గొన్నారు.

## రజక సంఘం అధ్యక్షులుగా శశికుమార్

భూపాలపల్లిరూరల్, జూలై05, ప్రభాతవార్త



భూపాలపల్లి మండలం ఆజంనగర్ రజక సంఘం అధ్యక్షులుగా జంగపల్లి శశికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా గొల్లపల్లి రాజేంద్రప్రసాద్, గౌరవ సలహాదారులుగా చిక్కుల రాజయ్య, బోనగిరి ఓదెలు, ప్రధాన కార్యదర్శి గుడికందుల దేవేందర్, కార్యదర్శిగా జంగపల్లి లింగయ్య, సభ్యులుగా జంగపల్లి శేఖర్, తరుణ్, దేవేందర్, రాజయ్య, రవి, రమేష్, సాయి ఎన్నికయ్యారు.

## సింగరేణి ఆధ్వర్యంలో సామూహిక గోరింటాకు కార్యక్రమం

భూపాలపల్లి, జూలై05, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియా సింగరేణి సేవా భవన్‌లో సామూహిక గోరింటాకు కార్యక్రమంను ఘనంగా నిర్వహించటం జరిగిందని అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు. ఈ కార్యక్రమంకు సేవా అధ్యక్షురాలు బళ్లారి మాదవిశ్రీనివాసరావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆషాడ మాసంలో ఈ గోరింటాకుకు ఓ ప్రత్యేకత ఉందని, మిగతా రోజుల్లో పెట్టుకున్నా, పెట్టుకోకపోయినా ఆషాడంలో మాత్రం ప్రతి ఆడపిల్ల తమ చేతులు, కాళ్లకు అందంగా గోరింటాకు పెట్టుకుంటారని అన్నారు. గోరింటాకు వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని అందుకే ఈ మాసంలో తప్పకుండా పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివైపిఎం శ్యాంప్రసాద్, సేవా కార్యదర్శి లక్ష్మి, సభ్యులు కవిత, అరుణ, ఫాతిమా, కో ఆర్డినేటర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

## మృతి చెందిన గిరిజన రైతు భూమిని పరిశీలించిన ఐటిడిఏ పిఓ అంకిత్

మల్హర్‌రావు, జూలై 5, ప్రభాతవార్త

మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన భుక్యా రాజు నాయక్ అనే గిరిజన రైతు అటవీ శాఖ అధికారుల వేధింపులకు మనోవేదనకు గురై మూడు నెలల క్రితం గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా గిరిజన రైతు మృతిపై విచారణలో భాగంగా ఎడ్లపల్లిలో భుక్యా రాజు నాయక్ సాగు చేస్తున్న భూమిని ఐటిడిఏ పిఓ అంకిత్ బుధవారం తహశీల్దార్ శ్రీనివాస్, గిర్దావర్ సరితతో కలిసి భూమి మోకాను పరిశీలించారు. మృతునికి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. గతంలో వచ్చిన అటవీ భూహక్కు పత్రాలను పరిశీలించి అట్టి భూమిని గిరిజన కుటుంబం సాగు చేస్తున్న వివరాలతో పాటు అందులో పండించిన పంట వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుని కుటుంబానికి రూ. 25వేల ఆర్థిక సాయం ప్రకటించారు. అలాగే మృతుని కూతురును చదివించేందుకు రెసిడెన్షియల్ పాఠశాల యాజమాన్యంతో మాట్లాడుతామని హామీ ఇచ్చారు. వారివెంట కొయ్యూరు పోలీసులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## ఓసీపీ 02లో పరికరాలను ప్రారంభించిన జీఎం

భూపాలపల్లి, జూలై05, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 02లో సర్వే డిపార్ట్‌మెంట్‌కు సంబందించిన అత్యాదునిక పరికరాలను జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. సింగరేణి సంస్థ ఇచ్చిన పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సర్వే అధికారి రాజగోపాల్, ప్రాజెక్టు ఆఫీసర్ వెంకట్రామిరెడ్డి, గని మేనేజర్ బిక్షమయ్య, కాలేష, రామక్రిష్ణ, శంకర్‌రావు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణంకు విరాళాల సేకరణ

భూపాలపల్లి, జూలై05, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ భక్త మార్కండేయ దేవాలయం నిర్మాణం కోసం పద్మశాల కులస్తుల నుండి స్వచ్చందంగా ఆలయ కమిటి ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. ఆలయ నిర్మాణం కోసం కళ్యాణం రాణి రమేష్, చెన్న కేశవ కిరాణం యజమాని వలస రవీందర్, పాశికంటి శ్రీనివాస్, కొక్కుల సదానందం, కొంగ నరేష్, జట్ల అశోక్, రాచర్ల చంద్రమౌళి, వలస భాస్కర్ కుటుంబాలు రూ25,116 చొప్పున విరాళాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు భాగవతం బిక్షపతి, తౌటం ప్రభ్యాకర్, గోనే భాస్కర్, ఈగ రవికిరన్, కుసుమ క్రిష్ణమోహన్, పాశికంటి శ్రీనివాస్, పేరాల రవి, అడ్డగట్ల శ్రీధర్, సామల శ్రీనివాస్, కుసుమ సుధాకర్, వంగరి శ్రీనివాస్, తౌటం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



**మరిపెడ, జూలై5, ప్రభాతవార్త**

ఆల్ పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గాదె అశోక్‌రెడ్డి అన్నారు. బుధవారం మరిపెడ ఉప కోశాధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఎస్‌టివోకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం పెన్షనర్ల అపరిష్కృత సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రకమిటీ పిలుపుమేరకు ఎస్‌టిఒ కార్యాలయం ఎదుట జూలై 4,5వ తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. న్యూ పెన్షన్ స్కీంను రద్దుచేసి పాత పెన్షన్ స్కీంను పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే దేశంలో రాజస్థాన, చత్తిస్‌ఘడ్, ఝూర్ఖండ్, పశ్చిమబెంగాల్ తదతర రాష్ట్రాలలో సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నాయని గుర్తుచేశారు. గత హామి మేరకు తెలంగాణ ఫ్రెండ్లీ గవర్నమెంట్ కూడా సిపిఎస్‌ను రద్దుచేసే విధంగా తెలంగాణ అసెంబ్లీలో ప్రత్యేక తీర్మాణం చేయాలని కోరారు. పెన్షనర్‌లు పొందే జీవనబృతి పెన్షనర్‌లకు ఆదాయపు పన్ను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామ్మూర్తి, నర్సింహారెడ్డి, మదర్, వాల్యనాయక్, గొడిశాల వీరయ్య, సిహెచ్ కొమురయ్య, వెంకన్న, మహిళ అధ్యక్షురాలు హేమలత తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధే బిఆర్ఎస్ లక్ష్యం



**మహబూబాబాద్, జూలై5, ప్రభాతవార్త**

రాష్ట్రంలో పేద ప్రజలను అభివృద్ధి చేయడమే బిఆర్ఎస్ పార్టీ ప్రధాన లక్ష్యం అని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో వివిధ మండలాలకు చెందిన 56మంది లబ్ధిదారులకు రూ.13.56లక్షల చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ పథకం ద్వారానే కాకుండా పథకం వర్తించని వ్యాదులకు పేదలను ఆదుకోవడం కోసం సిఎం కేసీఆర్ ప్రత్యేక నిధులను మంజూరు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టె పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రజాకర్షక పథకాలను రూపొందించిన సిఎం కేసీఆర్ ప్రజల గుండెల్లో నిలిచాడన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, పట్టణ అధ్యక్షుడు గద్దె రవి, జెడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాయిని రంజిత్, ఎఎంసి వైస్‌చైర్మన్ గుండా రాజశేఖర్, సుదగాని మురళి, లునావత్ అశోక్, విజయ్‌యాదవ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పక్కా ప్రణాళికతో అభివృద్ధి పనులు చేపట్టాలి

**మహబూబాబాద్, జూలై5, ప్రభాతవార్త**

నిర్థిష్టమైన కార్యాచరణతో అభివృద్ధి కార్యక్రమాల పనులు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. వర్షాబావ పరిస్థితుల నేపథ్యంలో మున్సిపాలిటిలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లకు నోటీసులు ఇచ్చి సురక్షిత ప్రాంతాలకు మారే విధంగా చూడాలన్నారు. వాటర్‌ట్యాంకుల ద్వారా సరఫరా అవుతున్న త్రాగునీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ వంటి పనులను ముందుజాగ్రత్తగా చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య



కార్మికులకు రెయిన్‌కోట్, క్యాపులను పంపిణీ చేయాలని, దోమలు ప్రబలకుండా ఫాగింగ్ చేయాలని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో డ్రైనేజీ ద్వారా లోతట్టు ప్రాంతాలకు మళ్లించాలన్నారు. మున్సిపాలిటిలో మొక్కలను నాటేందుకు అనువైన స్థలాలను గుర్తించి మొక్కటు నాటేందుకు అందుబాటులో ఉన్న నర్సరీల్లో మొక్కలను మొక్కలను సిద్ధంచేసి ఉంచుకో వాలన్నారు. తెలంగాణ క్రీడాప్రాంగాణం, దోబి ఘాట్, వారాంతపు సంతలకు స్థలాలను గుర్తించాలన్నారు. షాపింగ్‌కాంప్లెక్స్, అపార్ట్ మెంట్‌లు, సూపర్‌మార్కెట్, సినిమా హాళ్లలో భద్రతా చర్యలు చేపట్టే విధంగా తనిఖీలు నిర్వ హిం చాలన్నారు. ఈ సమావేశంలో కమీషనర్‌లు ప్రసన్నరాణి, కుమార్, రాజు, డిఈ ఉపేందర్, ఏఈలు, టౌన్‌ప్లానింగ్ అధికారి నవీన్, సివిల్ ఇంజనీరింగ్ అధికారులు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌లు పాల్గొన్నారు.

## నవోదయ సీటు సాదించిన రిత్విక్

**కురవి, జూలై5, ప్రభాతవార్త**



మండలంలోని సిద్దార్థ హైస్కూల్‌కు చెందిన వంగూరి రిత్విక్ ఇటీవల వెలువడిన నవోదయ ప్రవేశపరీక్ష ఫలితాల్లో సీటు సాదించాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అలువాల ఉమారాణి, ప్రిన్సిపాల్ కార్తిక్‌లు రిత్విక్‌ను, అతని తల్లిదండ్రులు వంగూరి సుధాకుమార్, తల్లి శాంతి ప్రియను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ప్రతి విద్యాసంవత్సరం క్రమంతప్పకుండా పాఠశాలకు చెందిన విద్యార్థులు సీటు సాదిస్తున్నారని, గురుకుల పరీక్షల్లో కూడా 10నుండి 20మంది సీట్లు సాదిస్తున్నారని తెలిపారు.

## మానవత్వం చాటుకున్న రాంచంద్రునాయక్

**కురవి, జూలై5, ప్రభాతవార్త**



మండలంలోని సుదనపల్లి గ్రామానికి చెందిన గాండ్ల యాకన్న గత కొద్దిరోజుల నుండి కణతితో బాధపడుత ఉండగా విషయం తెలుసుకున్న డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రాంచంద్రునాయక్ తన ఆసుపత్రికి పిలిపించి తానే స్వయంగా సర్జరి చేసి కణతిని తొలగించి మానవత్వాన్ని చాటుకున్నాడు. దీంతో నియోజకవర్గ ప్రజలందరు సంతోషాన్ని వ్యక్తం చేస్తు అభినందిస్తున్నారు.

## నాణ్యతా ప్రమాణాలు పాటించని నర్సరీలను సీజ్ చేయాలి




**కురవి, జూలై5, ప్రభాతవార్త**

రైతులు పంటల సాగు నారు కోసం నర్సరీలపైనే ఆధారపడుతున్న నేపథ్యంలో నాణ్యతా ప్రమాణాలు లేని నర్సరీలను వెంటనే సీజ్ చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నకిలీ విత్తనాలు మార్కెట్‌లో పొటెత్తుతున్న క్రమంలో పుట్టగొడుగుల్లా వెలసిన నర్సరీలలో నారు పెంచడానికి ఉపయోగించే విత్తనాల నాణ్యత ప్రమాణాలు వ్యవసాయ అధికారులు పరిశీలించి ధృవీకరించిన తర్వాతనే విత్తనాలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కరణం రాజన్న, జిల్లా కార్యవర్గ సభ్యుడు పొగుల శ్రీనివాస్‌గౌడ్, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షుల ఎన్నిక

**మరిపెడ, జూలై5, ప్రభాతవార్త**

మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన పెండ్లి రఘువీరారెడ్డిని కాంగ్రెస్‌పార్టీ మరిపెడ మండల అధ్యక్షునిగా, మరిపెడ గ్రామానికి చెందిన





ఎస్‌కె తాజుద్దిన్‌ను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మా మీద ఎంతో నమ్మకంతో పదవులు ఇచ్చుటకు సహకరించిన వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి మా వంతు కృషిచేస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటేందుకు ప్రతి నాయకుడు ఒక సైనికుడిలా పనిచేసేందుకు కృషిచేస్తామన్నారు.

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్షునిగా అంజయ్య

**మహబూబాబాద్, జూలై5, ప్రభాతవార్త**



మహబూబాబాద్ కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షునిగా ఘనపురపు అంజయ్యను, రూరల్ అధ్యక్షునిగా మిట్టకంటి రాంరెడ్డి, కేసముద్రం మండల అధ్యక్షునిగా అల్లం నాగేశ్వర్‌రావు, గూడూరు మండల అధ్యక్షునిగా నూనావత్ రమేష్, ఇనుగుర్తి మండల అధ్యక్షునిగా కురెల్లి సతీష్, నెల్లికుదురు మండల అధ్యక్షునిగా గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సందర్భంగా మహబూబాబాద్ పట్టణ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో తనకు ఈ పదవి ఇచ్చినందుకు జాతీయ, రాష్ట్ర నేతలకు, జిల్లా డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి పొరిక బలరాంనాయక్, వెన్నంశ్రీకాంత్‌రెడ్డి, బెల్లయ్యనాయక్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి నా వంతు కృషిచేస్తానని అన్నారు. పార్టీ అధిష్టానం మేరకు పనిచేస్తానని, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి శాయశక్తులా కృషిచేస్తానన్నారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వారితో కలసి పార్టీ అభివృద్ధికి తొడ్పడుతానన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పెరుపెరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

## రాంచంద్రారెడ్డి విగ్రహ స్థల పరిశీలన



**మహబూబాబాద్, జూలై5, ప్రభాతవార్త**

మున్సిపాలిటి పరిధిలోని జిల్లా కలెక్టర్ కార్యాలయ సమీపంలో నూకల రాంచంద్రారెడ్డి విగ్రహ ఏర్పాటు సందర్భంగా బుధవారం కమీషనర్ ప్రసన్నరాణితో కలసి స్థలాన్ని పరిశీలించారు. నిర్మాణ పనులకు సంబందించిన పనుల వివరాలను తెలుసుకొని త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేకారులకు ఆదేశాలు ఇచ్చారు. ఆయన వెంట డిఈ ఉపేందర్, ఎఈ సురేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్‌లు, కాంట్రాక్టర్‌లు ఉన్నారు.

## కాంట్రాక్టు ఉపాధ్యాయ అభినందన సభను విజయవంతం చేయండి

**టేకులపల్లి, ప్రభాతవార్త:**

ఈ నెల 8న హైద్రాబాద్‌లోని బంజారా భవన్‌లో జరిగే గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయ అభినందన సభను విజయవంతం చేయాలని గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ పిలుపు నిచ్చారు.

## సీజనల్ వ్యాదులు పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఇనుగుర్తి, జూలై 5, ప్రభాతవార్త



ప్రస్తుతం వర్షాకాలం దృష్ట్య వచ్చే సీజనల్ వ్యాదుల పట్ల అస్పత్రి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని స్థానిక డాక్టర్ సురేష్ అన్నారు. పిఎచ్‌సీలో బుధవారం అశావర్కర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ....వర్షాకాలం ప్రారంభమైనందున నీరు నిల్వచేరి దోమలతో విష జ్వరాలు వచ్చే ప్రమాధం పొంచి ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది హిమబిందు, రచన, ఏఎన్ఎం పున్నం కవిత, నర్సులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆల్‌ఇండియా క్విజ్ పోటీలో విజేత మధుర్

తొర్రూరు రూరల్, జూలై5, ప్రభాతవార్త



ఆర్.బి.ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆల్ ఇండియా క్విజ్ కాంపిటేషన్ పోటీలలో జెడ్పిహెచ్ఎస్ జయంతి కాలనికి చెందిన నాంచారి మధుర్ ప్రతిభ కనబర్చి విజేతగా నిలిచాడు. ఫైనాన్షియల్ లిటరేచర్ మీద నిర్వహించిన మండలస్థాయి పోటీల్లో ప్రథమస్థానం, జిల్లా స్థాయి పోటీల్లో తృతీయ స్థానం సాదించాడు. ఈ పోటీల్లో ప్రశాంత్, సాయిప్రియలు పాల్గొన్నారు. కాగా వీరిని ప్రధానోపాద్యాయులు రఘునందన్‌రావు, గైడ్‌టీచర్ వీరస్వామి, ఎస్.ఎం.సి చైర్మన్ ఎం.రమేష్, ఉపాద్యాయ బృందం అభినందించారు.

## ప్రజలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం

### - ఎమ్మెల్యే చల్లా

ప్రభాతవార్త- హన్మకొండ:

తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలస్తుందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా గీసుగొండ, సంగెం, ఖిలావరంగల్ మండలాలకు చెందిన 5గురు లబ్ధిదారులకు 180,500లక్షల రూపాయల చెక్కులను హనుమకొండలోని వారి నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఎప్పటికి ఉంటుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ సీఎం రిలీఫ్‌ఫండ్ ఎంతో దోహదం చేస్తుందన్నారు. నియోజకవర్గంలోని ప్రజల అభ్యున్నతికి తమవంతు తోడ్పాటు అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామన్నారు. ప్రజల కోసం పనిచేసే వారికి ఎప్పటికి గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు మానసిక దృఢత్వాన్ని కలిగిఉండాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్

గార్ల, జులై5 ప్రభాతవార్త:



విద్యతో పాటు, ఆట, పాటలపై దృష్టి సారించి నైపుణ్యాలను మెరుగు పరుచుకోవడం వలన విద్యార్థులు మానసికంగా దృఢత్వాన్ని కలిగి ఉంటారని జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని బంజారా సేవాసమితి రెసిడెన్షియల్ పాఠశాలను బుధవారం అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈసందర్బంగా విద్యార్థులకు అందిస్తున్న బోధనా తరగతులను గూర్చి అధికారులను, అందుతున్న సదుపాయాలను విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభా పాఠవాలను పరీక్షించి మెచ్చుకొని అభినందించారు. ఉత్తమబోధన అందించి మెరుగైన ప్రపంచం వైపు నడిపించాలని, చదువుతో పాటు పిల్లలకు ఇండోర్‌గేమ్స్ సంబందిత ఆటవస్తువులను అందించి నైపుణ్యాలను మెరుగుపరుచుకునేలా ప్రోత్సహించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం భోజనశాలను తనిఖీచేసి మెనూప్రకారం అందిస్తున్న బ్రేక్‌ఫాస్ట్, ఆహారం పదార్థాలను పరిశీలించి, మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలని, దోమతెరలను పెట్టాలని, అవసరమైన వెలుతురు ఉండేలా చూడాలన్నారు. అనంతరం సీతంపేట గ్రామపంచాయితీలోని నర్సరీని సందర్శించి నిర్వహణను పరిశీలించి, అవసరం మేరకు మొక్కలు నాటేందుకు పూల, పండ్లమొక్కలు అందుబాటులో ఉన్నవి లేనివి అధికారులను అడిగితెలుసుకున్నారు. అవెన్యూ ప్లానిటేషన్‌కు మొక్కలు సిద్దం చేయాలని, నర్సరీలో అందుబాటులో ఎన్ని మొక్కలు ఉన్నాయో రిజిష్టర్‌ను తనిఖీ చేసి, నర్సరీ నిర్వహణ పనితీరు బాగుందని అభినందించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్‌రావు, మండల విద్యాధికారి భూక్య పూల్‌చంద్, ఎంపిఓ రజని, ఏపిఓ సజన్‌స్వరూప్, ఇన్‌చార్జీ తహశీల్దార్ వీరన్న, బంజారాసేవా సమితి పాఠశాల ప్రిన్సిపాల్ సేనా, అకడమిక్ ఇన్‌చార్జి రమేష్, ఉపాధ్యాయులు, వనసేవకుడు జనార్ధన్, తదితరులున్నారు.

## మోడి సభను విజయవంతం చేయండి

గార్ల, జులై5 ప్రభాతవార్త:



ఈనెల8న వరంగల్ పట్టణంలోని ఆర్ట్స్ కళాశాలలో జరుగనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని బారతీయ జనతాపార్టి జిల్లా అద్యక్షులు వద్దిరాజు రామచంద్రరావు కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతు నిరుద్యోగులైన యువత చెడుమార్గంలో పయనించకుండా ఉపాధి కల్పనలో భాగంగా ఖాజీపేట రైల్వేవ్యాగన్ల పరిశ్రమ ఏర్పాటుకు భూమిపూజ నిర్వహించడానికి ప్రధాని నరేంద్రమోడి పాల్గొననున్నారన్నారు. గత5సంవత్సరాల క్రితమే వందేభారత్ రైల్వేఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కేంద్రప్రభుత్వం చొరవచూపిందని కాని రాష్ట్రప్రభుత్వం స్థలం ఇవ్వకపోవడంతో ఇతర రాష్ట్రానికి ఫ్యాక్టరీ నిర్మాణం బదిలిచేయడం జరిగిందని తెలిపారు. మానుకోట జిల్లా కేంద్రంలో రాష్ట్రప్రభుత్వం స్థలం చూపించకుండా గిరిజన యూనివర్సిటీ నిర్మాణం చేయాలని డిమాండ్ చేయడం సరికాదని అన్నారు. కేంద్రప్రభుత్వం అందిస్తున్న ప్రజాసంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని కార్యకర్తలను కోరారు. రైల్వేవ్యాగన్ల తయారి ఫ్యాక్టరీ నిర్మాణ భూమిపూజ నిర్వహించి అనంతరం జరిగే బహిరంగ సభకు బిజెపినాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బిజెపి మైనార్టి మోర్చా రాష్ట్రకార్యదర్శి రావూక విమల్‌కుమార్‌జైన్, మండల అద్యక్షులు జస్వంత్ ఠాగూర్, నాయకులు హిమంది బెనర్జి, గుగులోత్ దేవా, వెంగలి బుచ్చిబాబు, తదితరులున్నారు.

# తొర్రూరు వార్త

## వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

తొర్రూరు, జులై 05, ప్రభాతవార్త



ప్రభుత్వం వీఆర్ఏలకు ఇచ్చిన హామిలను నెరవేర్చాలని వీఆర్ఏ జేఏసీ జిల్లా జనరల్ సెక్రటరీ దూగుంట్ల శ్రీనివాస్‌రావు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని తహాసిల్దార్ కార్యాలయంలో వీఆర్ఏ జేఏసీ మండల కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్ధి ఉత్సవాల తరువాత వీఆర్ఏల హామిలను నెరవేరుస్తామని ప్రభుత్వం ప్రకటించినదని మాట ఇచ్చిన సీఎం కేసీఆర్ మా హామీలను అమలు చేసి మా కుటుంబాలలో పండుగ వాతవరణాన్ని కలుగజేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ కంభంపాటి సతీష్ వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గార రత్తయ్య జేఏసీ మహిళా తొర్రూరు డివిజన్ అధ్యక్షురాలు శిరీష, వీఆర్ఏలు మహబూబ్‌పాషా, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

నర్సింహులపేట, జూలై 5, ప్రభాతవార్త



ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల్లోనే నాణ్యమైన విద్య భోదించడం జరుగుతుందని నోడల్ అధికారి శ్రీలత అన్నారు. బుధవారం మండలంలోని కౌంసల్యదేవిపల్లి, బొజ్జన్నపేట పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి, పాఠశాల విద్యార్థుల్లో నమోదుశాతాన్ని, అడ్మిషన్ రిజిస్టర్‌ను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ....ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రభుత్వం ప్రవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య, ఉచిత భోజనాన్ని అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు ఉపాద్యాయులు ప్రతిరోజు సమయపాలన పాటించాలని, ప్రతి విద్యార్ది సామర్ద్య వివరాలను పరిశీలించాలని సూచించారు. పాఠశాల ఎచ్ఎం మోహాన్‌రెడ్డి, నరేష్, కృష్ణ, తిరుపతి, అనూష, సిఅర్‌పి శేషు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా సతీష్

ఇనుగుర్తి, జూలై 5, ప్రభాతవార్త



కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షునిగా మండలానికి చెందిన కూరెల్లీ సతీష్‌ను నియామకం చేసినట్లు టీపిసిసి వర్కింగ్ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నియాకమైన సతీష్ మాట్లాడుతూ...తన మీద నమ్మకంతో మండల అధ్యక్ష పదవికి సహకరించిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, టిపిసిసి వ్యవహారాల ఇంచార్జీ మాణిక్రావ్ ఠాక్రే, ఏఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరి, మాజీ కేంద్రమంత్రి వర్యులు బలరాం నాయక్, పిసిసి సభ్యులు దస్రునాయక్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు నూనావత్ రాధలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి



**గూడూరు, జూలై 5, ప్రభాతవార్త**

రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళీనాయక్ అన్నారు. గూడూరు శివారులోని కేశ్యతండా, భధ్రుతండా, కలకత్తతండా గ్రామాలతో పాటు పలు గ్రామాలలో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల హామీలను వివరించారు. వరంగల్ డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఖమ్మం జన ఘర్జన సభల ద్వారా కాంగ్రెస్‌పార్టీ ప్రజలికిచ్చిన హామీలను, ప్రకటించిన పథకాలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తుందన్నారు. రైతులకు ఏకకాలంలో రూ. 2లక్షల పంట రుణమాఫీ, ఇళ్ల నిర్మాణాలకు రూ. 5లక్షలు, చేయూత కింద పెన ్షన్ల మొత్తం పెంపు ద్వారా ప్రజలకు లబ్ది చేకూర్చనుందన్నారు. ప్రజలంతా కలిసికట్టుగా కాంగ్రెస్‌పార్టీని గెలిపించుకోవాలన్నారు. ఈసందర్భంగా కాం గ్రెస్ హామీలతో కూడిన బ్రోచర్లను పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొల్లికొండ మధు, పూజరి శంకర్, అర్రెం వీరస్వామి, హెచ్చు శివకృష్ణ, వాంకుడోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**మృతుల కుటుంబాలకు పరామర్శ:**

మండలంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను మురళీనాయక్ పరామరి ్శంచారు. మండలంలోని సీతానాగారం గ్రామానికి చెందిన సూత్రపు హరీష్ మృతి చెందగా బుధవారం వారి కుటుంబ సభ ్యులను పరామర్శించిన మురళీనాయక్ వారికి ఆర్థికసాయమందించారు. అదేవిధంగా అయోధ్యాపురం గ్రామంలో ఇటీవల బాషికాల ఉప్పలయ్య మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఉప్పలయ్య చిత్రపటం వద్ద పూలు చల్లి శ్రద్దాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థికసాయమందించారు.

## ట్రాక్టర్ కింద పడి బాలుడు మృతి

**కేసముద్రం, జూలై 5, ప్రభాతవార్త**



మండలంలోని నారాయణపురం గ్రామంలో గ్రామపంచాయతి ట్రాక్టర్ కింద పడి ఓ యేడాదిన్నర బాలుడు మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. నారాయణపురం గ్రామానికి చెందిన మారపంగు అయిలయ్య యేడాదిన్నర వయసున్న హేమంత్‌కుమార్ ట్రాక్టర్ కింద పడి దుర్మరణం చెందాడు. గ్రామపంచాయతికి చెందిన ట్రాక్టర్ స్టార్ట్ కాకపోవడంతో కొంతమంది సాయంతో ట్రాక్టర్‌ను ముందుకు తోస్తున్న క్రమంలో అక్కడే ఆడుకుంటున్న బాలుడు హేమంత్‌కుమార్ ట్రాక్టర్ కింద పడి మృతి చెందాడు. కాగా బాలుడి తండ్రి ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్ పందుల మధుసూధన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ కోగిల తిరుపతి తెలిపారు.

## గురుకులంలో అడ్మిషన్లు ఇవ్వాలి

**గంగారం, జూలై 5, ప్రభాతవార్త**

కొత్తగూడ మండలంలోని గోవిందాపురం గిరిజన గురుకులంలో గంగారం మండలానికి చెందిన విద్యార్థులకు కూడా అడ్మిషన్లు ఇవ్వాలని ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు డిమాండ్ చేసారు. గంగారం మండలం నుండి ఈ గురుకులంలో అడ్మిషన్ల కొరకు వెళితే గురుకుల ప్రిన్సిపాల్ అనుమతించకుండా వెళ్లగొడుతున్నాడని అన్నారు. గంగారం మండల విద్యార్థులకు తమ గురుకులంలో అడ్మిషన్లు లేవని చెపుతున్నారని ఆరోపించారు. ఉమ్మడి మండలానికి చెందిన గంగారం మండల విద్యార్థులకు గోవిందాపురం గిరిజన గురుకులంలో అడ్మిషన్లు ఇచ్చే ్చ విధంగా జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వెంటనే చర్యలు చేపట్టాలని ఎంపిపి విజ్ఞప్తి చేసారు.

## బిజేపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా సతీష్

**వెంకటాపూర్ (రామప్ప), ప్రభాతవార్త :**

బిజేపీ ఎస్సీ సెల్ వెంకటాపూర్ మండల అధ్యక్షుడిగా పాపయ్యపల్లి గ్రామానికి చెందిన పల్లెర్ల సతీష్‌ను ఎంపిక చేశారు. బుధవారం మండలం కేంద్రంలోని బిజేపీ మండల అధ్యక్షుడు భూక్యా జవహర్‌లాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో సతీష్‌ను ఎంపిక చేసినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ .. తన ఎంపికకు సహకరించిన బిజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మోహన్‌రావు, జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు భూఆక్య జవహర్‌లాల్, మండల కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బిజేపీ నాయకులు అల్లె శోభన్, రాకేష్‌రెడ్డి, కన్నబోయిన వీరేందర్, కాసర్ల సురేష్, సనుగోజు రమేష్, పైడాకుల మల్లేష్, మేకల రమేష్, గొల్లపల్లి రవి, శ్రీనివాస్, నాగేశ్వరరావు, బ్రహ్మాచారి, సదానందం, సాంబయ్య, తిరుపతి, గిరిబాబు, అనిల్‌కుమార్, అశోక్,ఉన్నారు.

## త్వరలో ప్రారంభం కానున్న ఆర్డీవో కార్యాలయం

**-నా కృషికి ప్రతిఫలం లభించడం సంతోషం**

**-మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీరా సీతారాంనాయక్**



**ములుగుటౌన్, ప్రభాతవార్త :**

అన్ని హంగులతో ములుగు జిల్లాలో ఆర్డీవో కార్యాలయం ప్రారంభం కానుందని మాజీ మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు అజ్మీరా సీతారాంనాయక్ అన్నారు. అతి త్వరలో ఈ కార్యాలయం ఏర్పాటు కానుంది. దీని కోసం జరుగుతున్న పనులను ఆయన స్వయంగా బీఆర్ఎస్ పార్టీ స్థానిక శ్రేణులతో కలిసి ఆయన పరిశీలించారు. తాను ములుగు జిల్లాలో ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు కోసం ఎన్నో సార్లు రాష్ట్ర మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, జిల్లా ఇంచార్జ్ మంత్రి సత్యవతిరాథోడ్, రవాణా శాఖ కమీషనర్‌లను కలిసి ములుగు జిల్లాలో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కార్యాలయం ఏర్పాటు ఆవశ్యకతను గురించి పలు మార్లు వివరించానని అదేవిధంగా ఇకపై ములుగు జిల్లాలో టీఎస్ 37 నెంబర్‌తో వాహన రిజిస్ట్రేషన్‌లు కానున్నాయని తెలియజేశారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు తన కృషికి దక్కిన ఫలితంగా తాను భావిస్తున్నానన్నారు. ఆర్డీవో కార్యాలయం ప్రారంభోత్సవంతో ములుగు జిల్లా ప్రజలకు రవాణా శాఖకు సంబంధించిన పనులు సులభతరం కానున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ములుగు మండల అధ్యక్షులు బాధం ప్రవీణ్, అశోక్, భూక్యా మురళి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ్‌రాంనాయక్, ఆత్మచైర్మన్ చక్రపాణి, మోతెరాజు, విష్ణువర్ధన్, కోగిల మహేష్, బైకాని సాగర్, రాహూల్, తదితరులు పాల్గొన్నారు.

## ములుగు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విషయంలో పల్లాని కలిసిన కుడుముల

**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రైతుబంధు రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ, డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని వారి నివాసం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి తన బయోడేటా అందజేసి ములుగు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరిన సీనియర్ నాయకులు, మంగపేట మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ కుడుముల లక్ష్మి నారాయణ, ములుగు జిల్లాలో ప్రజల్లో ఎక్కువ శాతం ఆదరణ ఉందని, ప్రజలు కూడా కుడుముల లక్ష్మీనారాయణ, టిఆర్ఎస్ పార్టీ ములుగు ఎమ్మెల్యేగా సత్తా ఉన్న అభ్యర్థి అని ప్రజలు వాపోతున్నట్టు సమాచారం.




## కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడిగా అల్లం

**కేసముద్రం, జూలై 5, ప్రభాతవార్త**



కాంగ్రెస్‌పార్టీ కేసముద్రం మండలశాఖ అధ్యక్షుడిగా అల్లం నాగేశ్వర్‌రావును పార్టీ అధిష్టానం నియమించింది. ఈమేరకు బుధవారం టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ నియామకాలను ప్రకటించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ తన మీద నమ్మకంతో తనకు మండల అధ్యక్ష పదవి అప్పగించారని, ఇందుకు సహకరించిన పార్టీ అధిష్టాన నాయకులకు, స్థానిక నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణి



**కేసముద్రం, జూలై 5, ప్రభాతవార్త**

మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకుడు, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి రావుల రవిచందర్‌రెడ్డి తన జన్మదినం సందర్భంగా బుధవారం స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థు లకు నోటుబుక్స్, పెన్నులు, పలకలు పంపిణి చేసారు. జన్మదినం సందర్భంగా గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దామెరకొండ ప్రవీణ్, మార్కెట్ డైరెక్టర్ హరినాయక్‌ల ఆధ్వర్యంలో రవిచందర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. మిఠాయిలు పంపిణి చేసారు. భవిశ్యత్తులో రవిచందర్‌రెడ్డి మరింత ఉన్న స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గొర్రె వెంకన్న, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పూనుగొండ్లలో హక్కు పత్రాల పంపిణి

**గంగారం, జూలై 5, ప్రభాతవార్త**

మండలంలోని పూనుగొండ్ల గ్రామ పోడు రైతులకు మంజూరైన హక్కుపత్రాలను కాంగ్రెస్‌పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ పెనక పురుషోత్తం బుధవారం పంపిణి చేసారు. ఈమేరకు గ్రామపంచాయతి కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్‌తో కలిసి ఆయన హక్కు పత్రాలను రైతులకు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు రైతులకు హకు ్క పత్రాల కొరకు అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర ్పంచ్ లక్ష్మీకాంతారావు, కల్తి సతీష్, పంచాయతి కార్యదర్శి ఈసం సుధాకర్, కారోబార్ పెనక సమ్మయ ్య, వార్డు



# ఫలించిన ఎమ్మెల్యే నరేందర్ కృషి

- సీకేఎం కళాశాలకు మహర్ధశ
- నియోజకవర్గంలో నెరవేరిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల కల



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
దాదాపు 56 ఏండ్లుగా వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలు పేద విద్యార్థులు కలలు కంటున్న దేశాయ్‌పేట సీకేఎం కళాశాల ప్రస్తుతం ఏడెడ్‌గా ఉన్న ఈ కళాశాల గత రెండు ఏళ్లుగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రత్యేక చొరవ తీసుకొని పలుమార్లు సీఎం కేసిఆర్ దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా వరంగల్ ప్రజలకు అందించాలనే తపన నెరవేరే తరుణం రానే వచ్చింది. ఈ క్రమంలోనే వరంగల్‌లోని ప్రముఖ చందాకాంతయ్య మెమోరియల్ సీకేఎం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు ఇక నుంచి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి స్థాయిలో నడపనుందని ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమెరిక ఉత్తర్వులు (జీవో ఎంఎస్ నెం.44) వెలువడ్డాయి. ఈ సందర్భంగా కళాశాల కమిటీ ప్రతినిధులు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను క్యాంపు కార్యాలయంలో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలుసుకొని తమ కళాశాలను ప్రభుత్వం టేకోవర్ చేసుకునేవిధంగా కృషి చేసి ఆ మేరకు ఉత్తర్వులు వెలువడడానికి కారణమైన ఎమ్మెల్యే నరేందర్‌ను కళాశాల కమిటీ వారు ఆత్మీయంగా శాలువాతో సత్కరించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ జిల్లా పేద ప్రజల కల సాకారమైందని ఎమ్మెల్యే నరేందర్ కృషి మరువలేనిదని ముఖనంయగా గత ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు హామీలతో కాలం గడిపారే తప్ప చేసింది ఏమి లేదని వారు తెలిపారు. ముఖ్యంగా 1967లో ప్రారంభమైన సీకేఎం కళాశాల 1973 వరకు ప్రైవేటు కళాశాలగా కొనసాగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో దీనిని ఎయిడెడ్ కళాశాలగా మార్చడం జరిగిందని ప్రస్తుతం తూర్పు ఎమ్మెల్యే చేసిన ప్రయత్నం ఫలించి తాజాగా విద్యాశాఖ పరిధిలోకి తెచ్చి ప్రభుత్వం కళాశాలగా మార్చారని ఇకపై కళాశాలలో పనిచేస్తున్న 9మంది ఎయిడెడ్ సిబ్బంది ప్రభుత్వం ఆధీనంలోకి వెళ్లనున్నారని తద్వారా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ద్వారా 67 మంది బోధన, బోధనేతర సిబ్బందికి ప్రభుత్వమే వేతనాలు ఇవ్వనుందని వారు తెలిపారు. సీఎం ఆశీస్సులతో ఎమ్మెల్యే నరేందర్ రెండేళ్ల ప్రయత్నం ఫలించిందని ప్రజలకు సీకేఎం కళాశాల కమిటీ వారికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఈ గొప్ప నాయకుడిగా చరిత్రలో నిలిచిపోయారని వారు పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ సీకేంఎ కళాశాల ప్రతిష్టను నియోజకవర్గ ప్రజల అభిప్రాయాన్ని సీఎం కేసిఆర్ దృష్టికి పదే పదే తీసుకుపోయాయని అందుకు సీఎం కేసిఆర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వమే టేక్ ఓవర్ చేసుకునే విధంగా జీవోను ఆమోదించినందుకు గాను నియోజకవర్గ తరుపున సీఎం కేసిఆర్ ప్రత్యేక ధన్యవాదలు తెలిపుతుతూ ప్రయత్నవంలో తనకు సహకరించిన జిల్లా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, బోయినపల్లి వినోద్‌కుమార్, మధుసూదనాచారి, పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కమిటీ ఉపాధ్యక్షుడు రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా.టి.సుధాకర్‌రెడ్డి, కమిటీ మెంబర్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా.ఎ. కృష్ణమూర్తి, కమిటి మెంబర్ చందా శ్రీకాంత్, ప్రిన్సిపాల్ డా. శశిధర్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ డా.ఏ.ధర్మారెడ్డి, లైబ్రేరియన్ ఎస్ అనిల్‌కుమార్, సూపరింటెండెంట్ గాండ్ల శ్రీనివాస్‌లు ఉన్నారు.

# అక్రమ గ్యాస్ రిఫిల్లింగ్

నాలుగు దుకాణాలపై పోలీసుల దాడులు

24 సిలిండర్‌లు సీజ్, నలుగురిపై కేసు నమోదు

**భూపాలపల్లి, జూలై05, ప్రభాతవార్త**
భూపాలపల్లి పట్టణంలో నిభందనలకు విరుద్దంగా అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్న నాలుగు దుకాణాలపై పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు. భూపాలపల్లి టాస్క్‌ఫోర్స్ సీఐ పులి వెంకట్, ఎస్ఐ భాస్కర్‌రావు, ఎస్ఐ ప్రశాంత్‌ల ఆద్వర్యంలో పట్టణంలోని మధీన ఎంటర్‌ప్రైజెస్, మహాలక్ష్మి దుకాణం, శ్రీసాయిరాం ఎంటర్‌ప్రైజెస్, సాయిసత్యనారాయణ కిరాణంలో అక్రమంగా ఖాళీ సిలిండర్‌లలో గ్యాస్‌ను నింపుతున్నారనే సమాచారంతో జయశంకర్ భూపాలపల్లి టాస్క్‌ఫోర్స్, పోలీసుల ఆద్వర్యంలో దాడులు నిర్వహించారు. దాడుల్లో భాగంగా నాలుగు దుకాణాల నుండి 24 సిలిండర్‌లు, రెండు వెయింగ్ మిషన్‌లను స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా నలుగురు దుకాణాలకు చెందిన వ్యాపారులు జి అనిల్‌కుమార్, పవార్‌లాల్, రొడ్డ శ్రీనివాస్, మహ్మద్ బందగీలు నిభందనలకు విరుద్దంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్న కారణంతో వారిపై భూపాలపల్లి ఎస్ఐ ప్రశాంత్ కేసు నమోదు చేసినట్లు భూపాలపల్లి సీఐ రాంనర్సింహారెడ్డి తెలిపారు. అక్రమంగా పలు కంపనీలకు చెందిన నిండు గ్యాస్ సిలిండర్‌ల నుండి ఇతర ఖాళీ సిలిండర్‌లకు రీఫిలింగ్ చేస్తున్నట్లు తమకు సమాచారం



ఉందని, ప్రభుత్వ నిభందనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని సీఐ రాంనర్సింహారెడ్డి హెచ్చరించారు.

## ముగిసిన ఈవీఎంల తనిఖీ, మాక్‌పోలింగ్

-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
ఎన్నికల సంఘం నిబంధనలు ఆదేశాల మేరకు గతనెల 24నుంచి జూలై 4వరకు 11రోజులు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్(ఈవీఎం)ల మొదటిస్థాయి తనిఖీ, మాక్‌పోలింగ్ జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈసీఐఎల్, ఇంజనీర్లు, ఎన్నికల సిబ్బంది సమక్షంలో పూర్తి పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాలు, 857పోలింగ్ బూత్‌లకు సంబంధించి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు, బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వివిప్యాట్స్‌ల తనిఖీ జూన్ 24న ప్రారంభమైందని ప్రతీరోజు ఉదయం, మధ్యాహ్నం సాయంత్రం రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇంజనీర్లు, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా ఉప ఎన్నికల అధికారి ప్రఫుల్‌దేశాయ్ సమక్షంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ తనిఖీల్లో ఈసీఐఎల్ ఇంజనీర్లు 15మంది, ఎన్నికల సిబ్బంది 50మంది పాల్గొన్నారని, కేంద్ర ఎన్నికల సంఘం అబ్జర్వర్ డి.నవీన్ తనిఖీల ప్రక్రియను పరిశీలించారన్నారు. ఈ పరిశీలన అనంతరం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్(ఈవీఎం)లను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్ స్ట్రాంగ్‌రూంలో భద్రపరిచామని తెలిపారు. ఈ తనిఖీల్లో జిల్లా ఉప ఎన్నికల అధికారి ప్రఫుల్‌దేశాయ్, రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఎన్నికల పర్యవేక్షకులు ఏతేశాం అలీ, తహసీల్దారన బి.రవీందర్, డీటీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణకు గ్రిల్స్ ఏర్పాటు చేయండి

-నగర మేయర్ గుండు సుధారాణి

-24, 28, 29 డివిజన్లలో క్షేత్రస్థాయిలో పర్యటనలు

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ మహానగరంలో ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణకు నాలాలు డ్రైనేజీ కాలువల నిర్మాణాల్లో మ్యాన్ హోల్స్ పైన గ్రిల్స్ ఏర్పాటు చేయాలని బల్దియా మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బల్దియా పరిధిలోని 24, 28, 29 డివిజన్లలో మేయర్ బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించి శానిటేషన్, ఇంజనీరింగ్ సంబంధ పనులను పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంతంలో నిరంతరం ప్లాస్టిక్ వ్యర్థాలు పెద్దఎత్తున బయట పడుతున్నాయని, అట్టి వ్యర్థాలను నిలువరించడానికి 24వ డివిజన్ పరిధి అఫ్నాపాన్ షాప్, పిన్న వారి వీధి ప్రాంతాలలో గ్రిల్స్‌తో కూడిన జాలీలు ఏర్పాటు చేయాలని వెంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో తొలగింపుతో పాటు డిసిల్టింగ్ ప్రక్రియ నిరంతరం జరగాలని సుశీల్ థియేటర్ ప్రాంతంలో రోడ్ డ్రైనేజీ పనులను ప్రారంభించాలని అన్నపూర్ణ కిరాణ ప్రాంతంలో చెత్త రాకుండా నిలువరించడానికి గ్రిల్స్ ఏర్పాటు చేయాలని రామా టాకీస్ నుండి పోతన రోడ్డు వరకు కొత్త డ్రైన్ నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలని బట్టల బజార్‌లో స్లాబ్ తొలగించి డ్రైన్ నిర్మించు పనులు టెండర్ దశలో ఉన్నాయని ఇంజనీరింగ్ అధికారులు మేయర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆకుతోట రామ తేజస్వి, శరీష్, సీఎంహెచ్ ఓ.డా.రాజేష్, ఈ.ఈ శ్రీనివాస్‌డిఈలు రవికుమార్, సారంగం, శానటరీ సూపర్ వైజర్ సాంబయ్య, ఏఈ.సతీష్, ఎస్ఐలు శ్యామ్‌రాజ్, సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు 30 వేల విలువగల స్కూల్‌బ్యాగ్స్ పంపిణీ

**మామునూర్ జూలై 5 ప్రభాతవార్త:**



ఖిలా వరంగల్ బొల్లికుంటలో బుధవారం యూత్ ఫర్ సేవ వరంగల్ వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7,8వ తరగతి విద్యార్థులకు 30 వేల విలువగల పుస్తకాలు, జామెంట్రీబాక్స్, పెన్నులు, బ్యాగులను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాగ్దేవి కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ పిన్నోజు ప్రసాద్ పాల్గొని విద్యార్థులకు వస్తువులు అందజేసి విద్యార్థులు ఉన్నత లక్ష్యాల వైపు పయనించాలని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విర్యార్థుల్లో ఎంతో నైపుణ్యం దాగి ఉందని దాన్ని సద్వినియోగ పరుచుకొని గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని రాబోయే రోజుల్లో ఉన్నత స్థానానికి చేరుకొని ఇలాగే ఎంతో మంది విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సేవా సభ్యులు మల్లికార్జున్, ఆనంద్ బాబు, సంతోష్, వేణు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## దళిత రత్న అవార్డులు అందుకున్న దళిత నాయకులు

**భీమదేవరపల్లి జూలై 5 ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ సంక్షేమ శాఖ దళిత రత్న అవార్డులను దళిత నాయకులు పొందారు. బుధవారం మండల పరిధిలో సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న దళిత నాయకులకు దళిత రత్న అవార్డులను ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ ప్రకటించారు. భీమదేవరపల్లి మండల దళిత నాయకులైన పసునూరి కర్ణాకర్ సాతూరి ఆంజనేయులు, లింగ మొగిలి దళిత ఆత్న అవార్డులను పొందగా వీరిని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ బాబు తమ నివాసంలో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సముజంలో అనేక సేవా సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని రాబోయే తరాలకు సేవా దృక్పథాన్ని పంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డి మండల కోఈష్షన్ గూడెల్లి రాజిరెడ్డి సంఘ సంపత్ తాళ్లపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.